


ఆర్టీసీ బస్సు చార్జీల పెంపుపై టీజీఎస్ఆర్టీసీ క్లారిటీ

PCW
తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd




అస్తిత్వ సంక్షోభంలో 5 ప్రాంతీయ పార్టీలు

Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 01 సంచిక - 166 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 07 రూ - 03/- గురువారం 13 జూన్ 2024

# నిరాడంబరంగా బాధ్యతలు తీసుకోనున్న బండి సంజయ్ కుమార్



**న్యూఢిల్లీ,జూన్ 12 (పిసిడబ్ల్యూ న్యూస్):** నేడు ఉదయం 10.35 గంటలకు నార్త్ బ్లాక్ లోని హోం మంత్రిత్వ శాఖ కార్యాలయంలో పదవీ బాధ్యతలు చేపట్టనున్న బండి సంజయ్, పదవీ బాధ్యతల కార్యక్రమానికి హాజరై బండి సంజయ్ కు ఆశీస్సులు అందించనున్న జగద్గురు శంకరా చార్య హంపి విరూపాక్ష విద్యారణ్య పీఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ విద్యారణ్య భారతి స్వామీజీ, భద్రతా కారణాల రీత్యా కార్యకర్తల అట్ట హాసం, నాయకుల సందడి లేకుండా ఒంటరిగా ఛార్జ్ తీసుకోనున్న బండి సంజయ్, నాయకులు, కార్యకర్తలు సహకరించాలని కోరిన బండి సంజయ్. నూతనంగా కేంద్ర క్యాబినెట్ మంత్రిగా బొగ్గు గనుల శాఖ మంత్రిగా నేడు పదవి బాధ్య తలు స్వీకరించుతున్న జి కిషన్ రెడ్డికి అభినందనలు తెలిపిన బండి సంజయ్,బొగ్గు, గనుల శాఖ ద్వారా రాష్ట్రానికి, దేశానికి విశేష సేవలు అందిస్తారని, రాష్ట్ర అభివృద్ధికి పాటుపడతారని ఆశాభా వం వ్యక్తం చేసిన బండి సంజయ్, ప్రత్యేకించి సింగరేణి బొగ్గు గనులపై పూర్తి అవగాహన ఉన్న కిషన్ రెడ్డి ఆ సంస్థ పురోభివృద్ధికి, సింగరేణి కార్మికులకు మరింత మేలు చేస్తారని ఆకాంక్షించిన బండి సంజయ్.

# కువైట్‌లో అగ్ని ప్రమాదం..



## ■40 మంది భారతీయులు మృతి ■ మోదీ ఉన్నత స్థాయి సమీక్ష.. గల్ఫ్‌కు కేంద్రమంత్రి పయనం

**కువైట్,జూన్ 12 (పిసిడబ్ల్యూ న్యూస్):**

కువైట్‌లో చోటుచేసు కున్న అగ్ని ప్రమాద ఘటనలో మరణించిన భారతీయు ల సంఖ్య క్రమంగా పెరుగుతోంది. ఆ ప్రమాదంలో ఇప్పటివరకు 50 మంది మరణించినట్లు గుర్తించగా.. అందులో 40 మంది భారతీయులేనని తెలిసింది. గాయపడిన వారిలోనూ అనేక మంది ఇండియన్లే ఉన్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో బాధితులకు అండగా నిలబడేందుకు ఎమర్జెన్సీ హెల్ప్‌లైన్ నంబర్లను అందుబాటులో ఉంచినట్లు కువైట్‌లోని భారత రాయబార కార్యాలయం వెల్లడించింది.

**ప్రధాని మోదీ దిగ్భ్రాంతి..**

ఈ ఘటనపై ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పరిస్థితులను కువైట్‌లోని భారత రాయబార కార్యాలయం సమీక్షిస్తోందని.. మనవారికి అన్నివిధాలా సహాయం అందించేందుకు కృషి చేస్తోందన్నారు. ఈ నేపథ్యంలో ప్రధాని నివాసంలో ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించారు.

**కువైట్‌కు కేంద్రమంత్రి..**

అగ్నిప్రమాదంలో గాయపడిన వారికి అందుతోన్న సహాయాన్ని పర్యవేక్షించేందుకు గాను భారత విదేశాంగశాఖ సహాయ మంత్రి కీర్తివర్ధన్ సింగ్ కువైట్‌కు వెళ్లనున్నారు. ప్రధాని మోదీతో భేటీ ముగిసిన వెంటనే తాను బయల్దేరనున్నట్లు ఆయన వెల్లడించారు. వీలైనంత తొందరగా మృతదేహాలను భారత్‌కు రప్పించేందుకు స్థానిక అధికారులతో సమన్వయం చేయనున్నారు. ప్రధాని మోదీ ఆదేశాల మేరకు కేంద్రమంత్రిని గల్ఫ్‌కు పంపిస్తున్నట్లు విదేశాంగ శాఖ కార్యాలయం సైతం ఓ ప్రకటనలో తెలిపింది.

**బాధితుల్లో కేరళవాసులే అధికం**

కువైట్ భవనం వద్ద జరిగిన అగ్నిప్రమాద ఘటనలో మరణించిన వారిలో ఎక్కువగా కేరళ, తమిళనాడుకు చెందినవారే ఉన్నట్లు సమాచారం. ఈ విషయంలో కేంద్రం జోక్యం చేసుకోవాలని కోరుతూ విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్‌కు కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ లేఖ రాశారు. బాధితుల్లో ఎక్కువగా మలయాళీలు ఉన్నారని.. వారికి తక్షణ సహాయం అందించాలని కోరారు.

# ఇంద్రకీలాద్రి అమ్మవారిని దర్శించుకున్న బండి సంజయ్



**విజయవాడ, జూన్ 12 (పిసిడబ్ల్యూ న్యూస్):** విజయవాడ పర్యటనలో భాగంగా ఇంద్రకీలాద్రి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ బండి సంజయ్ కి ఘన స్వాగతం పలికిన ఆలయ అధికారులు

# అన్నయ్యకి తమ్ముడు ఇచ్చే గౌరవం ఇది.!



**అమరావతి,జూన్ 12 (పిసిడబ్ల్యూ న్యూస్):**

తల్లి దూరంగా వెళ్ళిపోయింది.. చెల్లెలు కంటతడి పెట్టి మరీ, అన్నకి దూరమయ్యింది.! కాదు కాదు, తల్లిని తరిమేశాడు.. చెల్లిని గోడకేసి కొట్టాడు.. ఇదీ ఓ కుటుంబంలోని అన్న అరాచకం.!ఇంకో కుటుంబం వుంది. అన్నయ్యకు తన విజయాన్ని బహుమతిగా ఇచ్చాడు ఓ తమ్ముడు.! రాజకీయాల్లో తన అన్న ఎదుర్కొన్న అవమానాలకు, తన గెలుపుతో బదులిచ్చాడు.! ఇది మెగా కుటుంబం.! ఆ తమ్ముడు పవన్ కళ్యాణ్, ఆ అన్నయ్య చిరంజీవి.! గేమ్ ఛేంజర్‌గా, పొలిటికల్ పవర్ స్టార్‌గా నేషనల్ మీడియా పవన్ కళ్యాణ్‌ని పొగుడుతుంటే, తన తమ్ము డు సాధించిన రాజకీయ విజయాన్ని తన విజయంగా లోలోన మురిసిపోయారు మెగాస్టార్ చిరంజీవి. తాను సాధించిన విజయాన్ని, తన అన్న పాదాల దగ్గర పెట్టి, ఆశీర్వాదం తీసుకున్నారు తమ్ముడు పవన్ కళ్యాణ్. మంత్రిగా పదవీ ప్రమాణ స్వీకారం నేపథ్యంలో పవన్ కళ్యాణ్, తన కుటుంబ సభ్యులందరికీ ప్రత్యేక ఆహ్వానాలు పంపించారు. అన్నయ్య చిరంజీవికి అయితే, స్టేట్ స్పెషల్ గెస్ట్‌గా ఆహ్వానం అందేలా చేశారు. వేదికపై చిరంజీవి, తన సోదరుడు పవన్ కళ్యాణ్ పదవీ ప్రమాణ స్వీకారం చేస్తుండడాన్ని చూసి మురిసిపోయారు.ప్రధాని నరేంద్ర మోడీ ఈ వేడుకకి హాజరు కాగా, వేదికపై పవన్ కళ్యాణ్, తన సోదరుడు చిరంజీవికి ప్రధాని నరేంద్ర మోడీని పరిచయం చేశారు. ఓ చేత్తో చిరంజీవిని, ఇంకో చేత్తో పవన్ కళ్యాణ్‌నీ పట్టుకుని.. చేతులు పైకెత్తారు ప్రధాని నరేంద్ర మోడీ. మెగాభిమానులకు కన్నుల పండగగా మారింది ఈ సందర్భం. గతంలోనూ చిరంజీవిని ఇంతే ఆప్యాయంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఆలింగనం చేసుకున్నారు. అదీ, అల్లూరి సీతారామరాజు విగ్రహావిష్కరణలో అప్పటి పరిస్థితులు వేరు. ఇప్పటి పరిస్థితులు వేరు.'ఏనాడైనా చిరంజీవిని పొగిడావా.?' అంటూ అర్థం పర్థం లేని విమర్శలు చేసిన వైసీపీ నాయకులకు, చెంప పెట్టులాంటి సమాధానం పవన్ ఇప్పటికే ఇచ్చేశారు. ఇదిగో, ఇప్పుడు ఇలా వేదికపై అన్నయ్యను గౌరవించి, అన్నయ్యపై తన ప్రేమాభిమానాల్ని ఇంకోసారి పవన్ కళ్యాణ్ చాటుకున్నారు.

# దేశం, ప్రజల భద్రతకు కట్టుబడి ఉన్నాం

**న్యూఢిల్లీ,జూన్ 12(పిసిడబ్ల్యూ న్యూస్):**అమిత్ షా కేంద్ర హోంమంత్రిగా తిరిగి బాధ్యతలు స్వీకరించారు. ప్రధాని మోదీ నాయకత్వంలో వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఎప్పటిలాగే దేశం, ప్రజల భద్రతకు కట్టుబడి ఉంటుందన్నరు.మోడీ 3.0 భారతదేశ భద్రత కోసం తన ప్రయత్నాలను తదుపరి స్థాయికి తీసుకువెళుతుందని ఎక్స్‌వేదికగా ట్వీట్ చేశారు. తిరుగుబాటు, నక్సలిజానికి వ్యతిరేకంగా పోరాడతామని అన్నారు.మోదీ దార్శానికతకు అనుగుగుణంగా రైతులకు సాధికారత కల్పించడం, గ్రామీణ జాతీయ ఆర్థిక వ్యవస్థలను బలోపేతం చేసే దిశగా సహకార మంత్రిత్వ శాఖ పనిని కొనసాగిస్తుంది. లక్షలాది మందికి కొత్త అవకాశాలను కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.



# చంద్రబాబు కుటుంబ సభ్యులతో మోడీ గ్రూప్ ఫోటో...



**హైదరాబాద్,జూన్ 12 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఏపీ సీఎంగా నారా చంద్రబాబు నాయుడు ఈరోజు ప్రమాణ స్వీకారం చేసిన సంగతి తెలిసిందే. ఈ ప్రమాణ స్వీకారానికి ముఖ్య అతిధిగా ప్రధాని మోడీ హాజరయ్యారు. అలాగే పలు రాష్ట్రాల నుండి పెద్ద ఎత్తున రాజకీయ , సినీ ప్రముఖులు హాజరై సందడి చేసారు.విచ్చేసిన సందర్భంగా ప్రధాని మోదీ సీఎం చంద్రబాబు కుటుంబ సభ్యులతో కలిసి గ్రూప్ ఫోటో దిగారు. ఈ ఫోటోలో మోదీతో పాటు చంద్రబాబు, నారా భువనేశ్వరి, నారా లోకేశ్, బ్రాహ్మణి, నారా దేవాన్ష్ ఉన్నారు. మోదీ లోకేశ్ తనయుడు దేవాన్ష్ భుజాలపై చేతులేసి చిరునవ్వులు చిందిస్తూ నిల్చుని ఉండడం ఈ ఫోటోలో చూడొచ్చు.

# 'మోదీజీ వారి ఆర్తనాదాలు వినపడడం లేదా'.. రాహుల్ ఆగ్రహం



**జమ్మూ కాశ్మీర్,జూన్ 12 (పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రధాని మోదీపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల విజయోత్సవాలతో బిజీగా ఉన్న మోదీ జమ్మూ కాశ్మీర్‌లో ఉగ్రవాదుల దాడుల్లో మరణించిన భక్తుల కుటుంబాల ఆర్తనాదాలు వినడం లేదని మండిపడ్డారు.గత మూడు రోజుల్లో జమ్మూకశ్మీర్‌లోని రియాసి, కతువా, దోడాలో మూడు వేర్వేరు ఉగ్రవాద దాడులు జరిగాయి. అయినప్పటికీ మోదీ ఎన్డీయే ఎన్నికల విజయోత్సవాలతో బిజీగా ఉన్నారని రాహుల్ గాంధీ ధ్వజమెత్తారు.ఇటీవలి ఎన్నికల్లో రాహుల్ గాంధీ

వివరాలు 2లో

## ఆర్టీసీ బస్సు చార్జీల పెంపుపై టీజీఎస్ఆర్టీసీ క్లారిటీ



**హైదరాబాద్,జూన్ 12 (పిసిడబ్ల్యూ న్యూస్):**ఆర్టీసీ చార్జీల పెంపుపై వస్తున్న వార్తలపై తెలంగాణ ఆర్టీసీ స్పందించింది. టీజీఎస్ఆర్టీసీ బస్సుల్లో సాధారణ ఛార్జీలు పెరిగాయని జరుగుతున్న ప్రచారంలో ఏమాత్రం వాస్తవం లేదని టీజీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ స్పష్టం చేశారు.సాధారణ చార్జీలు యథాతథంగానే ఉన్నాయి. హైవేలపై టోల్ చార్జీలను పెంచుతూ కేంద్ర ప్రభుత్వం ఇటీవల నిర్ణయం తీసుకుంది. ఆ పెంచిన టోల్ చార్జీల మేరకు టికెట్‌లోని టోల్ సెస్‌ను సంస్థ సవరించింది. ఈ సవరించిన టోల్ సెస్ ఈ నెల 3వ తేదీ నుంచే అమల్లోకి వచ్చింది. టోల్ ప్లాజాలున్న రూట్లలోనే టోల్ సెస్‌ను యాజమాన్యం సవరించింది. సాధారణ రూట్లలో టికెట్ ఛార్జీల్లో ఎలాంటి మార్పుల్లేవని సజ్జనార్ ట్వీట్ చేశారు. టీజీఎస్ఆర్టీసీ సాధారణ బస్ ఛార్జీలను పెంచిందని వాస్తవాలు తెలుసుకోకుండా ఉద్దేశ్యపూర్వకంగా సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేయడం మంచిది కాదన్నారు. సంస్థ ప్రతిష్టకు భంగం కలిగించే విధంగా తప్పుడు ప్రచారం చేసే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని సజ్జనార్ హెచ్చరించారు.

## 'మోదీజీ వారి ఆర్తనాదాలు వినపడడం లేదా'.. రాహుల్ ఆగ్రహం

(మొదటి పేజీ తరువాయి)



వయనాడ్ (కేరళ)తో పాటు తమ కుటుంబ కంచుకోట రాయ్‌బరేలీ (యూపీ)లోనూ ఘన విజయం సాధించిన సంగతి తెలిసిందే. ఈ తరుణంలో తనను మరో సారి ఎన్నుకున్నందుకు ఓటర్లకు ధన్యవాదాలు తెలిపేందుకు కేరళలోని వాయనాడ్‌లో పర్యటించారు.ఈ సందర్భంగా బీజేపీ ప్రభుత్వ హయాంలో ఉగ్రదాడులకు కుట్ర పన్నుతున్న వారిని ఎందుకు పట్టుకోవడం లేదో సమాధానం చెప్పాలని దేశం డిమాండ్ చేస్తోందని రాహుల్ గాంధీ అన్నారు.మేనిఫెస్టోకి అనుగుణంగా పేదలకు, రైతులకు కాంగ్రెస్ పనిచేస్తోందన్న రాహుల్ మా పని ఇప్పుడే ప్రారంభమైంది. ప్రజాసంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామని సూచించారు.ప్రేమ ద్వేషాన్ని ఓడించింది..వినయం అహంకారాన్ని ఓడించింది.ప్రేమ ద్వేషాన్ని ఓడించింది..వినయం అహంకారాన్ని ఓడించింది. అదానీ,అంబానీలకు అనుకూలంగా నిర్ణయాలు తీసుకునేలా మార్గనిర్దేశం చేసే విచిత్రమైన పరమాత్మ మోదీ. నా దేవుళ్లు పేద ప్రజలే, నా దేవుళ్లు వాయనాడ్ ప్రజలే మీరు నాకు ఏమి చెబితే అది చేస్తాను అని రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు.

## పాతబస్తీలో భారీ అగ్నిప్రమాదం.. రూ. 50 లక్షల ఆస్తి నష్టం

**హైదరాబాద్,జూన్ 12 (పిసిడబ్ల్యూ న్యూస్):** పాతబస్తీ పురానీ హవేలీలోని ఎస్కే ఫుట్వేర్ షాపులో బుధవారం సాయంత్రం భారీ అగ్నిప్రమాదం సంభవించింది. విద్యుత్ షాక్ కారణంగా ఈ ప్రమాదం జరిగినట్టు తెలుస్తుంది.ఈ ప్రమాదంలో సుమారు రూ. 50 లక్షల విలువైన ఆస్తి నష్టం జరిగింది. చెప్పులు, ముడి సరుకు పూర్తిగా కాలి బూడిదైంది. ఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది కలిసి మంటలను అదుపు చేశారు. చెప్పుల దుకాణం కావడంతో మంటలు క్షణాల్లో వ్యాపించాయి. దట్టమైన పొగలు కమ్ముకున్నాయి. దీంతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు.




# వైసీపీ టార్గెట్‌గా చంద్రబాబు మరో కీలక నిర్ణయం..! ఇక చుక్కలే...

**అమరావతి,జూన్12(పిసిడబ్ల్యూ న్యూస్):**ఏపీలో సార్వత్రిక ఎన్నికల్లో ఘన విజయంతో ఇవాళ కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ముఖ్యమంత్రిగా చంద్రబాబు, డిప్యూటీ సీఎంగా పవన్ కళ్యాణ్ ప్రమాణ స్వీకారం చేశారు.అయితే ఎన్నికల ప్రచారంలో భాగంగా గత ఐదేళ్ల వైసీపీ పాలనపై ఇరువురు నేతలు నిప్పులు చెరిగారు. ముఖ్యంగా వైసీపీ పాలనలో జరిగిన విధ్వంసాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి ఓట్లు అడిగారు. ప్రజలు కూడా దీనికి సానుకూలంగా స్పందించి వీరికి ఓటేశారు. దీంతో ఇప్పుడు చంద్రబాబు మరో అడుగు వేయబోతున్నారు.గత వైసీపీ పాలనలో రాష్ట్రంలో జరిగిన విధ్వంసాలపై ఇక శ్వేతపత్రాలు విడుదల చేయాలని చంద్రబాబు నిర్ణయించారు. ఈ మేరకు శాఖల వారీగా శ్వేతపత్రాల విడుదల కోసం రిపోర్టులు సిద్దమవుతున్నట్లు తెలుస్తోంది.



ప్రతీ శాఖలోనూ వైసీపీ పాలన వల్ల కలిగిన నష్టాన్ని అంకెలతో ఈ శ్వేతపత్రాలు ఉండబోతున్నాయి. వీటిని జనంలోకి తీసుకెళ్లి వాస్తవాలు వివరించాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది.ఆర్థిక వ్యవహారాలతో పాటు ఇసుక, మద్యం వంటి అంశాల్లో వైసీపీ ప్రభుత్వం తీవ్ర అక్రమాలకు పాల్పడిందని టీడీపీ, జనసేన ఎప్పటి నుంచో ఆరోపిస్తున్నాయి. ముఖ్యంగా భారీ ఎత్తున అప్పులు తీసుకురావడం, సర్పంచ్ లకు ఇవ్వాల్సిన ఆర్థిక సంఘం నిధుల్ని పథకాలకు మళ్లించేయడం, ముఖ్యమైన శాఖల్లో కేటాయింపులు తగ్గించేయడం వంటి చర్యల ద్వారా వైసీపీ సర్కార్ విధ్వంసానికి పాల్పడినట్లు కూటమి నేతలు భావిస్తున్నారు. దీంతో పాటు అమరావతికి కూడా వైసీపీ ప్రభుత్వం చేసిన అన్యాయాన్ని సైతం లెక్కలతో సహా శ్వేతపత్రాల్లో వివరించేందుకు సిద్ధమవుతున్నారు.

# చంద్రబాబుకు వైఎస్ షర్మిల శుభాకాంక్షలు....

**హైదరాబాద్,జూన్ 12 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఏపీ నూతన సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన టిడిపి అధినేత, చంద్రబాబు కు ఏపీ కాంగ్రెస్ చీఫ్ వైస్ షర్మిల శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు లేఖ విడుదల చేశారు. 'చారిత్రాత్మకమైన మెజారిటీతో మిమ్మల్ని అధికారంలోకి తీసుకువచ్చిన ప్రజల ఆశయాలకు, నమ్మకాలకు అనుగుణంగా, రాష్ట్ర అవసరాలను, కఠిన సవాళ్ళను దృష్టిలో పెట్టుకుని, సంక్షేమం, అభివృద్ధి, శాంతిభద్రతలను మిళితం చేసి ఇకపై ప్రజారంజక పాలన అందిస్తారని ఆశిస్తున్నాము.ఈ సందర్భంగా, గడిచిన వారంరోజుల్లో, ఎన్నికల ఫలితాలు వచ్చిన రోజు నుండీ, అటు వైసీపీ నేతలు, కార్యకర్తల మీద, ఇటు డా వైఎస్ రాజశేఖర రెడ్డిగారి విగ్రహాల మీద జరుగుతున్న దాడులు మమ్మల్ని ఎంతగానో కలచివేశాయి. వారు చేసారని మీరు, మీరు చేసారని భవిష్యతులో మళ్ళీ వాళ్ళు, ఇలా ఈ పగలకు, ప్రతీకారాలు అంతు ఉండదు, సభ్యసమాజంలో, ప్రజాస్వామ్యంలో వీటికి చోటు లేదు, ఉండకూడదు. ఎన్నో తీవ్రమైన సవాళ్ల మధ్య రాష్ట్ర పునర్నిర్మాణం వేగంగా, నిబద్ధతతో జరగాల్సిన ఈ సమయంలో, ఇటువంటి హేయమైన చర్యలు, దాడులు, శాంతిభద్రతలకు మాత్రమే కాదు, రాష్ట్ర ప్రగతికి, పేరుకు, అందివచ్చే అవకాశాలకు కూడా తీవ్రమైన విఘాతం కలగజేస్తాయని తెలియజేస్తున్నాము.గడచిన ఐదేండ్లలో జరిగిన విశృంఖల పాలన, దానివలన అన్ని విధాలుగా నాశనమైన రాష్ట్రాన్ని మళ్ళీ గాడిలోపెట్టి ముందుకు తీసుకునివెళతారని ప్రజలు మీకు ఈ తీర్పు ఇచ్చారు. దానికి అనుగుణంగా నడుచుకుని, వైస్సార్ గారి విగ్రహాల మీద దాడులు, ప్రతిపక్షాల మీద ప్రతీకార చర్యలు ఇకపై జరగకుండా కఠిన చర్యలు తీసుకుంటారని ఆశిస్తున్నాము. మీకున్న అనుభవముతో, మీరు పెద్దమనసు, నిష్పాక్షికత చూపుతూ, పరిస్థితులను చక్కదిద్దుతారని అనుకుంటున్నాము. ఇటువంటి ప్రతీకార రాజకీయాలు, సంస్కారం, విచక్షణకు తావులేని చేష్టలతో మీ పేరుకు, ప్రతిష్టకు, పాలనకు మచ్చ రాకూడదని కోరుకుంటున్నాము అని లేఖలో పేర్కొన్నారు. అలాగే రాష్ట్ర ప్రగతి కోసం కాంగ్రెస్ నిర్మాణాత్మకమైన పాత్ర పోషిస్తుందని తెలియజేసుంటున్నాను. ఈ సందర్భంగా, మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన శ్రీ పవన్ కళ్యాణ్ కి ప్రత్యేక శుభాకాంక్షలు. రాష్ట్ర అభివృద్ధిలో, ప్రజారంజకంగా సర్కారు పాలన



సాగేలా చూడటంలో మీరు ప్రత్యేక పాత్ర పోషిస్తారని ఆశిస్తున్నాం. నేడు ప్రమాణ స్వీకారం చేసిన ఇతర మంత్రులందరికీ మా శుభాకాంక్షలు' అంటూ లేఖలో పేర్కొన్నారు.

# అస్తిత్వ సంక్షోభంలో 5 ప్రాంతీయ పార్టీలు

**హైదరాబాద్,జూన్ 12 (పిసిడబ్ల్యూ న్యూస్):** 2014, 2019 లోక్‌సభ ఎన్నికల్లో అప్రతిహతంగా అత్యధిక స్థానాలను సాధించుకుని ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగలిగిన బిజెపి, ఈసారి తగిన స్థానాలను దక్కించుకోవడంలో వెనుకబడడమే గాక, విపక్షాల నుంచి గట్టి పోటీని ఎదుర్కోవలసి వచ్చింది. అందుకే పొత్తు కుదుర్చుకునే అవసరం ఇప్పటివరకు రాకపోయినప్పటికీ, తెలుగుదేశం, జనతాదళ్ యునైటెడ్ పొత్తుతో మూడోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగలిగింది. దీంతో తెలుగుదేశం, జెడి(యు) పార్టీలకు ఎన్‌డిఎ ప్రభుత్వంలో భాగస్వామ్యం పొందే అవకాశం లభించింది. ఈ అవకాశం అన్నిప్రాంతీయ పార్టీలకు లభించలేదు. సార్వత్రిక ఎన్నికల్లో అనూహ్య పరిణామాలు తలెత్తడంతో ప్రస్తుతం బిజూ జనతా దళ్, బహుజన సమాజ్, జననాయక్ జనతా, టిఆర్ఎస్, అన్నాడిఎంకె ఈ ఐదు ప్రాంతీయ పార్టీల ఉనికి దెబ్బతింది.అస్తిత్వ సంక్షోభం దిశగా చూడవలసి వస్తోంది. పార్లమెంట్‌లో తమ గొంతు వినిపించే అవకాశాన్ని కోల్పోయాయి. ఈ పార్టీలన్నీ ఒకప్పుడు ముఖ్యమంత్రులను, ఒకానొక సందర్భంలో పార్లమెంట్‌కు విశేష సంఖ్యలో ఎంపిలను పంపించినవే. ఈసారి మాత్రం అస్తిత్వ సంక్షోభాన్ని అనుభవిస్తున్నాయి. 1997 లో బిజూ జనతాదళ్ ఆవిర్భవించింది. అప్పటి నుంచి ఎలాంటి ఎదురీత లేని పార్టీ ఇప్పుడు పార్లమెంట్‌లో తన ప్రాతినిధ్యం అన్నది లేకుండా పోయింది. మొట్టమొదటిసారి 2009 తరువాత అసెంబ్లీ ఎన్నికల్లో ఈ పార్టీ మెజార్టీ సాధించుకోలేకపోయింది. గత 24 ఏళ్లుగా తిరుగులేని ముఖ్యమంత్రిగా నెగ్గుకుంటూ వస్తున్న నవీన్ పట్నాయక్ ఇప్పుడు పక్కకు తప్పుకోవలసి వచ్చింది. బిజెపి నుంచే ముఖ్యమంత్రి అవుతున్నారు. లోక్‌సభ ఎన్నికల్లో బిజూ జనతాదళ్ ఓట్ షేర్ 2019లో 43.32 శాతం ఉండగా, ఇప్పుడు 37.53 శాతానికి దిగజారిపోవడం శోచనీయం.21 పార్లమెంట్ స్థానాలకు 2019లో 12 సాధించుకోగా, ఈసారి జీరో అయింది. అసెంబ్లీ ఎన్నికలను పరిశీలిస్తే మొత్తం 147 స్థానాలకు కేవలం 51 స్థానాలనే గెలుచుకోవడం గమనార్హం. 5% పాయింట్లు దిగజారి 40.22% ఓట్లు మాత్రమే వచ్చాయి. పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికల్లోనూ చాలా అధ్వాన పరిస్థితి దాపురించింది. ప్రాంతీయ పార్టీల్లో ఒకప్పుడు మిగతా పార్టీలన్నిటినీ తుడిచిపెట్టేసిన బిజూ జనతాదళ్ పార్టీ ఇప్పుడు ఈ ఏడాది ఒక్క సీటు కూడా సాధించలేని స్థితికి దిగజారిపోయింది. పొరుగునున్న ఉత్తరప్రదేశ్‌లో మాయావతికి చెందిన బహుజన్ సమాజ్ పార్టీ (బిఎస్‌పి)ది కూడా ఇదే పరిస్థితి. ఒకప్పుడు దళితుల గొంతుగా గుర్తింపు పొందిన ఈ పార్టీ ఉత్తరప్రదేశ్‌లో తన పట్టును కోల్పోయినట్టు కనిపిస్తోంది. ఈసారి ఎన్నికల్లో ఖాతా తెరవలేక 10% పాయింట్ల ఓట్ల భాగస్వామ్యాన్ని 9.39 శాతం వరకు కోల్పోయింది. 2019లో ఈ పార్టీ 19.42%



ఓట్ షేర్‌తో 10 పార్లమెంట్ స్థానాలను సాధించుకోగా, ఈసారి పోలింగ్‌కు ముందే ఎస్‌పితో పొత్తు విషయంలో వివాదానికి దిగింది.హర్యానాలో ఉత్తర ఎగువ నియోజక వర్గంలో జననాయక్ జనతా పార్టీ కూడా రాష్ట్రంలోని తనకున్న పది స్థానాలను కోల్పోయింది. మాజీ ఉప ప్రధాని దేవీలాల్ భావజాలంతో 2018లో ఈ పార్టీ ఏర్పాటైంది. 2019 లో హర్యానా శాసన సభ ఎన్నికల్లో 10 స్థానాలను గెలుచుకోగా, ఈ ఏడాది మార్చి వరకు రాష్ట్రాన్ని పాలించిన బిజెపి నేతృత్వంలోని సంకీర్ణ ప్రభుత్వంలో భాగస్వామిగా ఉండేది. 2019 ఎన్నికల్లోనూ ఇప్పుడు కూడా కనీసం ఒక్క ఎంపి సీటు కూడా గెలుచుకోలేకపోయింది. చాలా స్థానాల్లో అభ్యర్థులు డిపాజిట్లు కోల్పోయారు. ఈ పార్టీ ఓట్ల శాతం వాటా 4.9% నుంచి 0.87 శాతానికి పడిపోయింది. తెలంగాణలో తెలంగాణ రాష్ట్ర సమితి (టిఆర్ఎస్) కూడా పార్లమెంట్ స్థానాలను గెలుచుకోలేక పోయింది. 2014లో 11 ఎంపి స్థానాలను గెలుచుకున్న ఈ పార్టీ 2019లో 9 స్థానాలనే గెలుచుకోగా, 2024లో జీరో స్థానాలయ్యాయి. ఇంకా దక్షిణాదిలో తమిళనాడుకు సంబంధించి ఆల్ ఇండియా అన్నా ద్రవిడ మున్నేట్ర కజగం (ఎఐఎడిఎంకె)ను మొదట అగ్రనటుడు, అగ్ర రాజకీయ యోధుడు ఎంజిఆర్ స్థాపించగా, తరువాత నటి జయలలిత సారథ్యం వహించారు.మొట్టమొదటిసారి ఎన్నికల్లో ఎన్‌డిఎతో పొత్తులేకుండా పోరు సాగించిన ఈ పార్టీ ఇప్పుడు తమిళనాడులో తాను పోటీకి నిలబడిన మొత్తం 32 స్థానాలను కోల్పోయింది. ఎఐఎడిఎంకె మిత్ర పక్షాలైన దేశీయ ముర్పొక్కు ద్రవిడ కజగం (డిఎండికె), సోషల్ డెమొక్రాటిక్ పార్టీ ఆఫ్ ఇండియా (ఎస్‌డిపిఐ), పుదియ తమిజగమ్ (పిటి) పార్టీలు కూడా రాష్ట్రంలోని మిగిలిన 7 ఎంపి స్థానాల్లో ఏ ఒక్కటీ దక్కించుకోలేకపోయాయి. 2014లో ఎఐఎడిఎంకె మొత్తం 39 ఎంపి స్థానాల్లో 37 వరకు గుండుగుత్తగా దక్కించుకోగా, 2019 ఎన్నికల్లో పార్టీ స్థాయి బాగా కుదించుకుపోయి ఒకే ఒక్క స్థానానికి పరిమితమైంది. ఇప్పటి ఎన్నికల్లో ఆ ఒక్కటి కూడా మిగల లేదు.

# విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందజేసిన కార్పొరేటర్ విజయ శ్రీ -సయ్యద్ రజాలి






**హనుమకొండ ప్రతినిధి, జూన్ 12 (పిసిడబ్ల్యూ న్యూస్):** కాజీపేట 63వ డివిజన్ లో ప్రభుత్వం ఉన్నత పాఠశాల లో తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా 63 వ డివిజన్ కార్పొరేటర్ విజయశ్రీ -సయ్యద్ రజాలి పాల్గొని విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్ లు అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ విజయశ్రీ-రజాలి మాట్లాడుతూ.. గత ప్రభుత్వాలతో పోలిస్తే మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బడులు ప్రారంభం దశలోనే పాఠ్య పుస్తకాలతో పాటు విద్యార్థి విద్యార్థులు యూనిఫామ్ అందించడం సంతోషకరమని, ఇప్పుడు ప్రభుత్వ పాఠశాలలో మంచి విద్య అందిస్తున్నారని, ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకొని, విద్యలో రాణించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గవర్నమెంట్ ప్రభుత్వ పాఠశాల హెడ్మాస్టర్ జి సుధాకర్ వారితో పాటు పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్ లూబ్ అందజేసిన కార్పొరేటర్ విజయ శ్రీ - రజాలి







**హనుమకొండ ప్రతినిధి, జూన్ 12 (పిసిడబ్ల్యూ న్యూస్):** కాజీపేట 63వ డివిజన్ లోని జూబ్లీ మార్కెట్ వద్ద ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆచార్య జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా 63వ డివిజన్ కార్పొరేటర్ విజయ శ్రీ - సయ్యద్ రజాలి పాల్గొని అమ్మ ఆదర్శ పాఠశాల విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలతో పాటు యూనిఫామ్ లు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు పంపిణీ చేసిన కలెక్టర్ సీక్తా పట్నాయక్






**హనుమకొండ ప్రతినిధి, జూన్ 12 (పిసిడబ్ల్యూ న్యూస్):** మర్కాజి ఉన్నత పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులకు యూనిఫార్మ్, టెక్స్ట్ బుక్స్,నోట్ బుక్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులందరికీ నూతన విద్య సంవత్సర శుభాకాంక్షలు అని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు.బుధవారం హనుమకొండలోని ప్రభుత్వ మర్కాజి ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ.. గత రెండు మూడు నెలల నుంచి పాఠశాలల్లో అత్యవసరమైన పనులు చేపట్టి పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. ఈ వేసవి కాలంలోనే విద్యార్థులకు యూనిఫార్మ్ ఎస్ హెచ్ జి లు, మెప్మా, గ్రామీణ ప్రాంతాల్లో డిఆర్డిఓ గ్రూపుల ద్వారా కుట్టించటం జరిగిందని, ఈసారి పాఠశాలల ప్రారంభానికి ముందే నోట్ బుక్స్, టెక్స్ట్ బుక్స్ పాఠశాలలకు చేరాయని అన్నారు. ఈ విద్యా సంవత్సరంలో మీరందరూ చదువులు పై శ్రద్ధ పెట్టాలని, బాగా కష్టపడి చదువుకోవాలని అన్నారు. ఇక్కడ హై స్కూలు, ప్రైమరీ స్కూలు కలిపి 1000కి పైగా విద్యార్థులు ఉన్నారని అలాగే ఇక్కడ మంచి ఉపాధ్యాయులు ఉన్నారని అందువల్ల జిల్లాలోనే ఈ పాఠశాలలో మంచి ఫలితాలు వస్తున్నాయని అన్నారు. సమావేశం అనంతరం హనుమకొండ జిల్లాలో మొత్తం 37 వేల యూనిఫామ్స్ కుట్టించి జిల్లాలోని ప్రతి పాఠశాలలో పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా జిల్లాలోని 310 పాఠశాలలో అత్యవసర పనులైన త్రాగునీరు, టాయిలెట్స్, ఎలక్ట్రిసిటీ పనులు పూర్తి చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ హై, డిప్యూటీ డిఇఓ రాధా,స్థానిక కార్పొరేటర్ మధు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం హసన్పర్తి భీమారం లోని కస్తూర్బా గాంధీ విద్యాలయం సందర్శించి అక్కడి విద్యార్థినీలకు యూనిఫార్మ్, టెక్స్ట్ బుక్స్, నోట్ బుక్స్ పంపిణీ చేశారు.

# ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను బోధించాలి

- విద్యార్థులకు నోట్ బుక్స్ స్కూల్ యూనిఫామ్ అందజేసిన అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అధ్యక్షురాలు గుర్రం అనసూయ

**రామడుగు, జూన్12 (పిసిడబ్ల్యూ న్యూస్):** రామడుగు మండలంలోని, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, రుద్రారం లో నేడు పాఠ్యపుస్తకాల యూనిఫారం పంపిణీ చేశారు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అధ్యక్షురాలు గుర్రం అనసూయ, ఆమె మాట్లాడుతూ బడి ఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాల చేర్పించాలని ప్రభుత్వ పాఠశాలలో విద్యతో పాటు మధ్యాహ్న భోజనం ఉచిత పుస్తకాలు యూనిఫామ్ అందిస్తున్నామని అన్నారు పాఠశాల బలోపేతానికి ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలోప్రధానోపాధ్యాయులు, జి. పి.వి రంగనాథ శర్మ, ఉపాధ్యాయులు అనంతుల నాగేందర్, అవధూత శ్రీనివాస్, కె. వెంకట్ రెడ్డి , టి రమేష్, ఆరిఫ్ హుస్సేన్, జట్టి రవీందర్, పద్మజారాణి, కరుణాకర్ రావు, నల్లగొండయ్య, లిల్లీ సరోజ, శంకరయ్య లు ఉన్నారు.



# పోరాటాలతోనే ఎస్సీ వర్గీకరణ సాధ్యం..

- ఎంహెచ్‌పిఎస్ రాష్ట్ర యూత్ అధ్యక్షుడిగా ఇసురం శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నిక







**హనుమకొండ ప్రతినిధి, జూన్ 12 (పిసిడబ్ల్యూ న్యూస్):** పోరాటాలతోనే ఎస్సీ వర్గీకరణ సాధ్యమని, మాదిగలకు 12% రిజర్వేషన్ సాధనే లక్ష్యంగా పనిచేయాలని మాదిగ హక్కుల పరిరక్షణ సమితి (ఎం హెచ్ పి ఎస్) వ్యవస్థాపక అధ్యక్షులు మైస.ఉపేందర్ మాదిగ అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా కాజీపేట మీడియా పాయింట్ లో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎం హెచ్ పి ఎస్ రాష్ట్ర యూత్ అధ్యక్షుడిగా ఇసురం శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నిక కాగా, నియామక పత్రాన్ని ఎం హెచ్ పి ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పైసా ఉపేందర్ శ్రీనివాస్ కు అందజేశారు. అనంతరం ఉపేందర్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో మాదిగ లకు పోరాటాల ద్వారానే ఎస్సీ వర్గీకరణ సాధ్యమవుతుందని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా జూన్ 7 నుండి జరుగే మాదిగల జన సభలను జయప్రదం చేయాలని, ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా మాదిగల జన సభలను విజయవంతం చేయాలని,కొత్తగా ఏర్పడిన బిజెపి ప్రభుత్వం వంద రోజుల ప్రభుత్వ పాలనపై దృష్టి సారించి ప్రభుత్వానికి మంచిపేరు తీసుకురావాలని కొత్త మంత్రులకు ప్రధానమంత్రి సూచించారని,ఇచ్చిన మాట ప్రకారం కేంద్ర క్యాబినెట్ ఆమోదించి పార్లమెంటులో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశ పెట్టి ఆమోదించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో మాదిగలకు 12% రిజర్వేషన్ సాధనే ఏకైక లక్ష్యంగా మాదిగలు పనిచేయాలని పిలుపునిచ్చారు. ఎంహెచ్ పిఎస్ సంఘం పనిచేయాలని రాష్ట్ర వ్యాప్తంగా మాదిగల జనజాతర సభలు జూన్ నెల నుంచి అన్ని జిల్లా కేంద్రాలలో నిర్వహించాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా రాష్ట్ర యూత్ అధ్యక్షులు శ్రీనివాస్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో తన నియమాకానికి సహకరించిన ఎంహెచ్ పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మైస ఉపేందర్ కు, జిల్లా నాయకత్వానికి, విద్యార్థి నాయకులకు ధన్యవాదాలు తెలుపుతున్నట్లు ఆయన తెలిపారు. మాదిగ హక్కుల పరిరక్షణ ధ్యేయంగా ముందుకు వెళ్తానని ఈ సందర్భంగా తెలిపారు. ఈ సమావేశంలో ఎడ్ల మహిపాల్ ఎం హెచ్ పి ఎస్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు ఎడ్ల అనిల్ కుమార్ ఎం హెచ్ పి ఎస్ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఇంచార్జి శిఖం రవి చింత జగదీష్ ధార రవి బర్ల శంకర్ ఎడ్ల అశోక్ ఎడ్ల రాజు ఎడ్ల కుమార్ ఐలపాక శ్రీనివాస్ పాల్గొన్నారు.

# నీట్ పరీక్ష పేపర్ లీకేజ్ పై విచారణ జరపాలి..

- ప్రభుత్వ విద్యారంగాన్ని పటిష్టం చేయాలి
- ప్రైవేట్ కార్పొరేట్ ఫీజుల నియంత్రణ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి
- ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి భాషబోయిన సంతోష్ డిమాండ్




**హనుమకొండ ప్రతినిధి, జూన్ 12 (పిసిడబ్ల్యూ న్యూస్):** దేశవ్యాప్తంగా ప్రభుత్వ మెడికల్ కళాశాలలో చదవడానికి నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నిర్వహించిన నీట్ పరీక్ష ఫలితాలపై అనేక అనుమానాలు వెలువడుతున్న తరుణంలో పరీక్ష నిర్వహించిన తీరుపై కేంద్ర ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బాషబోయిన సంతోష్ డిమాండ్ చేశారు. బుధవారం ఏఐఎస్ఎఫ్ ఆద్వర్యంలో హనుమకొండ లోని అంబేద్కర్ విగ్రహం వద్ద నీట్ పరీక్ష పై సమగ్ర విచారణ జరిపించాలని కోరుతూ నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా సంతోష్ మాట్లాడుతూ మే 5న పరీక్షను నిర్వహించడం జరిగిందని,దాదాపు దేశవ్యాప్తంగా 24 లక్షల మంది విద్యార్థులు పరీక్షను రాశారని, ప్రకటించిన ఫలితాల్లో అనేక అవకతవకలు జరిగాయని విద్యార్థులు, విద్యార్థి తల్లిదండ్రులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారన్నారు. వారి అనుమానాలకు సజీవ సాక్ష్యంగా ఆరుగురు విద్యార్థులకు 720 మార్కులకు 720 మార్కులు రావడం మరల వారి యొక్క పరీక్ష కేంద్రం ఒకటే కావడం వలన వారి అనుమానాలకు బలాన్నిస్తున్నదని, కావున తక్షణమే నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ విడుదల చేసిన ఫలితాలపై కేంద్ర ప్రభుత్వం స్పందించి పరీక్ష రాసిన మెడికల్ విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు అదేవిధంగా రాష్ట్రాల స్వయం ప్రతిపత్తిని దెబ్బతీసే నీట్ పరీక్షను రద్దు చేయాలనీ దక్షిణాది రాష్ట్రాల ముఖ్యమంత్రులు కేంద్ర ప్రభుత్వానికి చెప్పిన కూడా వారి మాటని పెడచెవిన పెట్టి, నిర్లక్ష్యం చేయడం ద్వారా వేలాది మంది ప్రతిభగల విద్యార్థులు మెడికల్ విద్యకు దూరమవుతున్నారు. ప్రస్తుత విద్యాసంవత్సరం నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ విడుదల చేసిన ఫలితాలపై, పేపర్ లీకేజీలపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జిచేతవిచారణ జరిపించాలన్నారు. అదేవిధంగా జిల్లావ్యాప్తంగా ప్రభుత్వ అనుమతి లేని ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలను సీజ్ చేయాలని... ఫీజుల నియంత్రణ చట్టాన్ని ప్రభుత్వం పటిష్టంగా అమలు చేయాలని..పాఠశాలలో షూ, టై, బెల్ట్, పాఠ్యపుస్తకాల, దందా, బందు చేయాలని... తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న టీచర్, ఎంఈఓ, డిఈఓ, పోస్టులను వెంటనే భర్తీ చేసి ప్రభుత్వ విద్యారంగాన్ని పటిష్టం చేయాలని... పెండింగ్లో ఉన్న రియంబర్స్మెంట్ స్కాలర్షిప్స్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల చరణ్ ,జిల్లా సమితి సభ్యులు కుంటి పవన్, శ్రీపతి వినయ్ ,దేవరాజుల శివ, రిషిత, రేష్మ ,దీప్తి, వైష్ణవి ,ప్రియాంక, అనూష ,ఐశ్వర్య, రాము రాజులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# కబడ్డీలో మొదటి విజేతగా పొందిన శ్రీ హాసినికి మాజీసర్పంచి శ్రీ మల్ల మేఘరాజు ఘనంగా సన్మానం



**గంగాధర, జూన్ 12 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలోని వెంకటాయపల్లి గ్రామానికి చెందిన రావుల శ్రీహాసిని గౌడ్ తండ్రి లచ్చగౌడ్ గారి కుమార్తె గతంలో తెలంగాణ స్పోర్ట్స్ అకాడమీ కబడ్డీ లో మొదటి బహుమతి పొందగా గత గత ఏప్రిల్ లో జరిగిన నేషనల్ గేమ్స్ కబడ్డీ టోర్నమెంట్లో రెండో బహుమతి పొందినది ఈనెల 18వ తేదీన ఇంటర్నేషనల్ కబడ్డీ నేపాల్ లో జరగనుండగా ఈ మ్యాచ్ కూడా సెలక్షన్ అవ్వడం సంతోషంగా ఉంది నేషనల్ రెండో బహుమతి పొందిన శ్రీహాసిని తాజా మాజీ సర్పంచి శ్రీమల్ల మేఘరాజు మరియు గ్రామ యువత సన్మానించడం జరిగింది.

# భూమిని ఆక్రమించుకుంటున్న వారిపై చర్యలు తీసుకోవాలి



**మంథని, జూన్ 12 (పీసీడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** మంథని మునిసిపాల్ పరిదిలోని కూచిరాజ్ పల్లి గ్రామంలో సర్వే.నెం. 165లో నిరుపేదలైన దళితులు, ముస్లింలకు ఇచ్చినటువంటి భూమిని కొంతమంది ఆక్రమించారని వారి పైన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మంతెన డివిజన్ అధ్యక్షుడు మంథని సత్యం, టౌన్ అధ్యక్షులు నాగేల్లి జానీలు తాసిల్దార్ రాజయ్యకు బుధవారం వినతిపత్రం సమర్పించారు. గత కాంగ్రెస్ ప్రభుత్వంలో అప్పటి ఎమ్మెల్యే, ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు నిరుపేదలకు ఇండ్ల నివేషణ స్థలాలు కేటాయించడం జరిగిందని, దానిని కొంతమంది ఆక్రమించారని వారి పైన చర్యలు తీసుకోవాలని వారు వినతిపత్రంలో పేర్కొన్నారు. వారి వెంట గ్రామస్తులు నాగేల్లి మహేష్ , నక్క సమ్మయ్య, దూడపాక భూమయ్య , దూడపాక లింగయ్య,దూడపాక రాజశేఖర్ ,ముక్క భూదమ్మలు ఉన్నారు.

# విద్యార్థులకు పాఠ్య పుస్తకాల పంపిణీ



**రేగొండ, జూన్ 12 (పిసిడబ్ల్యూ న్యూస్):** రేగొండ మండలంలోని రేపాక పల్లె ప్రాథమిక పాఠశాలలో బుధవారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఏం రమేష్, ఉపాధ్యాయుడు మహమ్మద్ ఇక్రముద్దీన్ లు పాఠశాల ప్రారంభం మొదటి రోజునే విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఆనందాన్ని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్, ఆయమ్మ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఏక రూప దుస్తుల పంపిణీ



**వర్దన్నపేట,జూన్ 12 (పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఏక రూప దుస్తులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి సాంబయ్య పంపిణీ చేశారు.బుధవారం వర్దన్నపేట పట్టణ పరిధిలోని నీలగిరి స్వామి తండా ప్రాధమిక ప్రభుత్వ పాఠశాలలో రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు అందిస్తున్న ఉచిత ఏక రూప దుస్తులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి సాంబయ్య, ఉపాధ్యాయురాలు కె సుజాత పంపిణీ చేశారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు గాను అమ్మ ఆదర్శ పాఠశాలలకు అధిక నిధులు మంజూరు చేసి మౌళిక సదుపాయాలు కల్పిస్తూ విద్యార్థులకు ఇలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టిందని తెలిపారు.ప్రతి ఒక్క విద్యార్థి తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్ పర్సన్ రత్నమ్మ,అంగన్వాడీ టీచర్ సుజాత విద్యార్థులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు మంచి విద్యతో పాటు నాణ్యమైన భోజనం అందించాలి

**- మైనారిటీస్ సంక్షేమ అధికారి మొహమ్మద్ మేరాజ్ మహ్మూద్**



**పెద్దపల్లి జిల్లా, జూన్ 12:(పీసీడబ్ల్యు న్యూస్):** పాఠశాలలు పునఃప్రారంభం సందర్భంగా, పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పెద్దపల్లిలో గల తెలంగాణా మైనారిటీస్ గురుకుల బాలికల పాఠశాలని బుధవారం సందర్శించి పాఠశాలకు విచ్చేసిన విద్యార్థులకు ఆహ్వానం పలికినట్లు జిల్లా మైనారిటీస్ సంక్షేమ అధికారి మొహమ్మద్ మేరాజ్ మహ్మూద్ తెలిపారు. పాఠశాల పరిసరాలను, వంట గదిని పరిశీలించి, విద్యార్థులకు మంచి విద్యతో పాటు నాణ్యమైన భోజనం అందించాలని, ఏదైనా సమస్య ఉంటె తన దృష్టికి తీసుకురావాలని పాఠశాల ప్రిన్సిపాల్, వార్డెన్ కు సూచించారు.విద్యార్థులతో ముచ్చటిస్తూ, ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను వినియోగించుకొని, మంచి విద్య, ఆహారపు, ఆరోగ్య అలవాట్లను సమకూర్చుకోవాలని విద్యార్థులకు సూచించారు.

## లారీ బోల్తా తప్పిన ప్రమాదం



**రామడుగు, జూన్ 12 (పిసిడబ్ల్యూ న్యూస్):** రామడుగు మండలం దేశరాజు పల్లి గ్రామం శివారులో భారీ లోడింగ్ తో వస్తున్న లారీ ఉదయం కరీంనగర్ వెళ్తున్న సమయంలో వాహనాలను తప్పించబోయి అదుపుతప్పి లోయలో పడింది. ఎవరికి ఎటువంటి ప్రమాదం జరగకపోవడంతో వాహన దారులు ఊపిరి పీల్చుకున్నారు. ఘటన స్థలానికి పోలీసులు చేరుకొని వివరాలను సేకరించే పనిలో నిమగ్నమయ్యారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే కోరం కనకయ్య



**బయ్యారం,జూన్ 12(పిసిడబ్ల్యూ న్యూస్):** కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను తప్పక నెరవేరుస్తామని ఇల్లెందు శాసనసభ్యులు కోరం కనకయ్య అన్నారు.బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో కల్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరై బాధితులకు చెక్కుల పంపిణీ నిర్వహించారు.బయ్యారం మండలంలో ఎన్నికల ముందు కళ్యాణ లక్ష్మి దరఖాస్తు చేసుకున్న వారికి ఒక లక్ష 116 రూపాయలు,ఒక్కొక్కరికి చెక్కుల రూపంలో అందించారు.మండలంలో మొత్తం 41 మందిలో బీసీ లకు 34 ,ముస్లిం మైనారిటీ 02, ఎస్సీలు 02 ,ఈ బీసీలు 02లకు చెక్కులు అందజేశారు.ఈ కార్యక్రమంలో బయ్యారం మండల ఎంపీపీ చేపూరి మౌనిక,సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి ,ఎంపీడీవో శ్రీనివాస్ రావు,ఎంపీటీసీ తిరుమల శైలజ,తహసీల్దార్ సాదియా సుల్తానా తదితరులు ఉన్నారు.

## మండలంలో పునః ప్రారంభమైన పాఠశాలలు

**బయ్యారం,జూన్ 12(పిసిడబ్ల్యూ న్యూస్):**మండల కేంద్రంలోని జడ్ పి ఎస్ ఎస్ బాల,బాలికల పాఠశాలలు,కొత్తపేట గ్రామ పంచాయతీలో ని ఎం పి పి ఎస్ కొత్తపేట హెచ్ సి పాఠశాలల్లో విద్యా సంవత్సర ప్రారంభ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాలలో జడ్ పి ఎస్ఎస్ (బాలికల) బయ్యారం ప్రధానోపాధ్యాయులు లక్ష్మణ్ రావు,ఉపాధ్యాయ బృందం , కొత్తపేట పాఠశాల ఉపాద్యాయులు నాగ సరస్వతి, సత్యనారాయణ సింగ్, మోహన్ తదితరులు ఉన్నారు.



## సమ్మర్ క్యాంపు ముగింపు కార్యక్రమం



**విశాఖపట్నం ప్రతినిధి, జూన్ 12 (పీసిడబ్ల్యూ న్యూస్):** ప్రతి వేసవి సెలవుల్లో శ్రీ స్వామి వివేకానంద స్వచ్ఛంద సేవ సంస్థ వారు సంస్థ ట్యూషన్ విద్యార్థులకు సమ్మర్ క్యాంపులు నిర్వహించడం జరుగుతుంది.ఈ సంవత్సరం సమ్మర్ క్యాంపులో భగవద్గీత అధ్యయనం, పురాణ ఇతిహాసాలపై అవగాహన తరగతులు బోధించడం జరిగింది. ఈరోజు ఈ సమ్మర్ క్యాంపులు ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథులు, యువ నాయకులు ద్రోణం రాజు. శ్రీవత్సవ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు భగవద్గీత శ్లోకాలు అనర్గళంగా , చక్కగా చదివారు, వారికి ప్రముఖుల చేతుల మీదుగా చక్కటి బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా శ్రీవాత్సవ్ మాట్లాడుతూ, ప్రతి వేసవికాలంలోనూ విద్యార్థులకు సమ్మర్ క్యాంపులు నిర్వహిస్తూ, సమ్మర్ క్యాంప్ లో భాగంగా విద్యార్థులకు భగవద్గీత అధ్యాయనాలు, పురాణ ఇతిహాసాలు, ఆధ్యాత్మిక యాత్రల ద్వారా భక్తి భావన పెంపొందించి, విద్యార్థులను మంచి మార్గంలో నడిపిస్తున్న సంస్థ వారికి అభినందనలు తెలియజేశారు. చివరగా విద్యార్థులకు స్నాక్స్ ని అందించి, ఈ కార్యక్రమానికి ముగింపు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు అప్పారావు విద్యార్థులు లక్ష్మి, హారిణి, నిఖిత, రక్షిత, జాహ్నవి, కీర్తి మరియు సమస్త మహిళా సభ్యులు పాల్గొన్నారు.

## అంకిత భావంతో పనిచేసి బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు కృషి చేయాలి

**• బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు కమిటీ • 22 మంది తో జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ కమిటీ ఏర్పాటు • ప్రపంచ బాల కార్మిక వ్యవస్థ వ్యతిరేక దినం సందర్భంగా కలెక్టరేట్ లో సమీక్షా సమావేశం • జూన్ ముప్పై వరకు జిల్లాలో పారిశ్రామిక, పని ప్రదేశాల్లో స్పెషల్ డ్రైవ్ • జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్**






**హనుమకొండ ప్రతినిధి, జూన్ 12 (పిసిడబ్ల్యూ న్యూస్):** బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ కమిటీ, సంబంధిత శాఖల అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ పిలుపునిచ్చారు.ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినం సందర్భంగా బుధవారం రోజున కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ కమిటీ ఏర్పాటు, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు తీసుకోవాల్సిన చర్యలు పై డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ ఎస్ రమేష్ బాబు అధ్యక్షతన జరిగిన భవిష్యత్ కార్యాచరణ సమీక్షా సమావేశానికి హాజరైన కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ కమిటీ ఏర్పాటు చేసామని, నిబంధనల ప్రకారం జిల్లాలో పర్కాల , హనుమకొండ కాజీపేట పరిధి పారిశ్రామిక ప్రాంతాల్లో, షాపుల్లో, ప్రమాదకర ప్రాంతాల్లో కార్మిక శాఖ,జిల్లా బాలల పరిరక్షణ విభాగం, యాంటి హ్యూమన్ ట్రాఫికింగ్ పోలీస్ యూనిట్ , మరియు చైల్డ్ హెల్ప్ లైన్ , స్వచ్ఛంద సంస్థల సహకారంతో స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని అన్నారు. పద్నాలుగు సంవత్సరాల లోపు బాల బాలికలు పనిచేస్తున్నట్లు గుర్తిస్తే బాల కార్మిక నిర్మూలన చట్టం ప్రకారం సంబంధిత యజమానులపై చట్ట ప్రకారం కేసు నమోదు చేయాలని, పద్దెనిమిది సంవత్సరాల లోపు బాల బాలికలు పనిచేస్తున్నట్లు గుర్తిస్తే బాలల న్యాయ చట్టం ప్రకారం యజమానులపై కేసులు నమోదు చేయాలని అన్నారు. నిర్ణయించుకున్న కార్యాచరణ ప్రకారం స్పెషల్ డ్రైవ్ బృందాలకు జిల్లా బాలల పరిరక్షణ విభాగం వారు వారు అత్యవసర పరిస్థితుల్లో వినియోగించే వాహనాన్ని, మరియు పోలీస్ శాఖ వారి వాహనాన్ని వినియోగించుకోవాలని సూచించారు.అడిషనల్ డిసీపీ ఎన్ రవి మాట్లాడుతూ స్పెషల్ డ్రైవ్ లో పోలీస్ శాఖ సహకారం ఉంటుందని అన్నారు.డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ ఎస్ రమేష్ బాబు మాట్లాడుతూ స్పెషల్ డ్రైవ్ విజయవంతం కోసం అన్ని సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తే సాధ్యమవుతుందని, రోజు వారీ నివేదికలు కార్మిక శాఖ ఆధ్వర్యంలో సేకరించి నివేదికలు అందజేస్తామని అన్నారు. ఎఫ్ఎంఎం సాంఘీక సేవా సంస్థ డైరెక్టర్ సిస్టర్ సహాయ మాట్లాడుతూ గుర్తించబడిన బాల కార్మికులకు వైద్య, రవాణా తదితర అంశాలకు సంబంధించిన విషయంలో తగు సహకారం అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ హరి ప్రసాద్, బీసీ సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ జి రామ్ రెడ్డి, ఎన్సిఎల్పి డైరెక్టర్ బుర్ర అశోక్ కుమార్, బాలల సంక్షేమ సమితి సభ్యులు కజాంపురం దామోదర్, న్యాయ మండలి సభ్యులు ఎం సుభాష్, జిల్లా బాలల పరిరక్షణ ఇన్చార్జి అధికారి ఎస్ ప్రవీణ్ కుమార్, జిల్లా ఉపాధి అధికారి ఎం మల్లయ్య, కార్మిక సంఘం, ఆల్ శాప్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ బాధ్యులు కే శ్యామ్ సుందర్,జి రమేష్. చైల్డ్ హెల్ప్ లైన్ కో ఆర్డినేటర్ ఎస్ భాస్కర్, బాలల పరిరక్షణ విభాగం జి సునీత, పి విజయ్ కుమార్, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు ఎర్ర శ్రీకాంత్, బి కరుణ, డీఆర్డిఎ ఏవో కే శ్రీనివాస రెడ్డి,జీసీడివో ఎస్ సునీత,ఎస్ఐ ఫసియుద్దీన్. కార్మిక శాఖ అధికారులున్నారు.

## ప్రొ.. జయశంకర్ బడి బాట కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే మేడిపల్లి

**గంగాధర, జూన్ 12 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి మండల కేంద్రంలోని జెడ్పిహెచ్ఎస్ బాయ్స్ మరియు గర్ల్స్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ప్రొ౹౹జయశంకర్ బడి బాట కార్యక్రమంలో భాగంగా యూనిఫామ్స్ మరియు పుస్తకాల పంపిణీ చేసిన చొప్పదండి నియోజకవర్గ శాసనసభ్యులు మేడిపల్లి సత్యం.ఈ కార్యక్రమంలో: మండల విద్యాధికారి, మండల తహస్థిలార్, ఎంపిడిఓ, పలు విభాగాలకు సంబంధించిన అధికారులు, మండల ఎంపీపీ, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు, మాజీ డి సి ఎం సి చైర్మన్, ఎంపీటీసీలు, తాజా మాజీ సర్పంచ్ లు, జిల్లా కాంగ్రెస్ నాయకులు, బ్లాక్ అధ్యక్షులు, మండల అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## ఎంపీ కడియం కావ్యకు ఘనంగా ఆత్మీయ సన్మానం

**• ఘన స్వాగతం పలికిన స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు • భారీ గజమాలతో ఘన సన్మానం • భారీ మెజారిటీతో అఖండ విజయం సాధించిన డాక్టర్ కడియం కావ్యని ఘనంగా సన్మానించిన స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రజలు**



**హనుమకొండ ప్రతినిధి, జూన్ 12 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఇటీవల జరిగిన ఇటీవల జరిగిన లోకసభ ఎన్నికల్లో వరంగల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి అఖండ మెజారిటీతో విజయం సాధించిన సందర్భాన్ని పురస్కరించుకొని పార్టీ శ్రేణులు, నాయకులు, ప్రజా ప్రతినిధులు భారీ గజమాలతో ఘనంగా ఆత్మీయ సన్మానం చేశారు. బుధవారం మడికొండ సత్య సాయి కన్వెన్షన్ హాల్లో మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అధ్యక్షతన ఏర్పాటు చేసిన స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం వరంగల్ పార్లమెంట్ ఎన్నికలలో భారీ మెజారిటీతో విజయం సాధించిన డాక్టర్ కడియం కావ్య పరిచయ, ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో రాష్ట్ర అటవీ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తో కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పాల్గొన్నారు.ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ.. అభివృద్ధిలో అగ్రగామిగా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం ఉండాలి.ఇప్పుడు నా బాధ్యత పెరిగింది.నియోజకవర్గంలో గ్రూపులు లేవని,ఎవరైనా గ్రూపులు అని తిరిగితే తోకలు కత్తిరించడం ఖాయం అని, పని లో పోటీ పాడుదాం... కూర్చునే సీటులో కాదు.. దేవాదుల ప్రాజెక్టు తో నియోజకవర్గంలో ప్రతీ గ్రామానికి సాగు నీరు అందించె బాధ్యత నాది స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో విద్యా, వైద్యంలో చాలా వెనక బడి ఉన్నాం. విద్యా, వైద్యంలో అన్ని రకాల అభివృద్ధికి త్వరలోనే శ్రీకారం చుట్టాలి. నియోజకవర్గంలో పేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాల్సిన బాధ్యత ఉంది.నా ఎజెండా అభివృద్ధి, విద్యా, వైద్యం, ప్రతీ ఎకరాకు సాగు నీరు అందించడం.నియోజకవర్గ ప్రజలు నన్ను అర్థం చేసుకోవాలి ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ..నాకు భారీ మెజారిటీతో విజయాన్ని అందించిన కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులందరికి పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఎవరికీ వారే అభ్యర్థిగా భావించి నా కోసం కష్ట పడ్డారు. నా గెలువుకు కృషి చేసిన ప్రతీ ఒక్కరికీ అందుబాటులో ఉంటు మీ అందరి కష్టసుఖలలో పాలు పంచుకుంటాను.మీ అందరి ఆశీర్వాదం ఎల్లప్పుడూ ఇలాగే ఉండాలి. రాబోయే రోజుల్లో మంచి రోజులు రానున్నాయి. ఎంపీ ఎన్నికలతో అయిపోలేదు స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ జెండా ఎగురావేయాలి.నా తండ్రి కడియం శ్రీహరి గారు నిలబెట్టే విధంగా పని చేస్తాను. మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ.. డాక్టర్ కడియం కావ్య గెలుపుకు కృషి చేసిన కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు కడియం శ్రీహరి వ్యక్తిత్వం గొప్పది. కడియం శ్రీహరి గొప్ప పరిపాలన అనుభవం ఉన్నది, అవినీతి రహితమైన పాలన అందించే వ్యక్తి కడియం శ్రీహరి స్థానిక సంస్థల ఎన్నికలలో కూడా ఇదే క్రమశిక్షణతో పని చేయాలి.కాంగ్రెస్ పార్టీలో ప్రతీ ఒక్కరికీ సమూచిత స్థానం దక్కుతుంది. కార్యకర్తలు ఓపికగా ఉండాలని, అర్హులైన ప్రతీ ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలి. ఇందిరమ్మ కమిటీల ఆధ్వర్యంలో నిష్పాక్షపాతంగా, అవినీతి రహితంగా అర్హులైన వారికే సంక్షేమ పథకాలు అందాలి.దానికోసం సమన్వయంతో పని చేయాల్సిన బాధ్యత ఉంది. తండ్రికి తగ్గ తనయగా పేరు తెచ్చుకోవాలి. రాబోయే రోజులల్లో మంచి రాజకీయ భవిష్యత్ ఉంది. వరంగల్ పార్లమెంట్ పరిధిలోని అన్ని నియోజకవర్గలను సమ దృష్టితో చూడాలి. వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేయాలి. ఎల్లపుడు నీకు మా అందరి ఆశీస్సులు ఉంటాయి. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాష్ రెడ్డి, కేఆర్ నాగరాజు, గండ్ర సత్యనారాయణ, ఏఐసిసి ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిర, కూడా చైర్మన్ ఇనుగాల వెంకట్రాంరెడ్డి రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ఆపేక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నెని రవీందర్ రావు, మేయర్ గుండు సుధారాణి, డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, ఐత ప్రకాష్ రెడ్డి కార్ప ఆయిల్ సిడ్స్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి, ఇతర కార్పొరేషన్ చైర్మన్లు, ఏఐసిసి నాయకులు, జిల్లా నాయకులు, స్టేషన్ ఘనపూర్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పార్టీ శ్రేణులుపాల్గొన్నారు.

## రిజర్వేషన్లపై సదస్సు... కరపత్రాల ఆవిష్కరణ

**ఖమ్మం, జూన్ 12 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి) :** రిజర్వేషన్ల చరిత్ర , దాని నేపథ్యం , రిజర్వేషన్ల అమలు , జరుగుతున్న తీరు తీరు తెన్నులు , నేడు ఆ రిజర్వేషన్లు ఎదుర్కొంటున్న సమస్యలు , సవాళు అంశంపై ఈనెల 15వ తేదీన ఎస్సీ , ఎస్టీ , బీసీ , మైనార్టీ ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిర్వహించనున్న సదస్సును పురస్కరించుకొని రూపొందించిన కరపత్రాలను బుధవారం ఖమ్మం నగరంలోని జిల్లా కార్యాలయంలో ఆవిష్కరించారు . ఈ సందర్భంగా వేదిక చైర్మన్ డాక్టర్ కే వి. కృష్ణారావు , కన్వీనర్ షేక్ .నజీమా లు మాట్లాడుతూ ఎస్సీ , ఎస్టీ , బీసీలు , మైనార్టీ లకు బదులుగా అగ్రవర్ణాలకు కూడా రిజర్వేషన్లను ప్రసాదిస్తూ అసలు రిజర్వేషన్ ఉద్దేశాన్ని నీరుగారుస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు . సామాజిక సాధికారిత కోణంలో రిజర్వేషన్లు ఆవిర్భవిస్తే ... పాలకులు ఆర్థిక ప్రతిపాదికనా రిజర్వేషన్ల అంశాన్ని చూడటం సమంజసం కాదన్నారు . కులగణన కార్యక్రమాన్ని చేపట్టిన అనంతరం బీసీ లకు వారి జనాభా దామాషా అనుసరించి , అందరికీ ఆమోద యోగ్యమైన రీతిలో స్తానిక సంస్థ ల ఎన్నికలలో రిజర్వేషన్లను ప్రకటించి అమలు చేయాలని సూచించారు . ఈనెల 15వ తేదీన శనివారం ఉదయం 10 గంటలకు స్థానిక ఐఎంఏ హాలులో ఈ రిజర్వేషన్లు అంశంపై నిర్వహించనున్న సదస్సులో పలువురు ప్రముఖులు పాల్గొని రిజర్వేషన్ల గురించి వివరిస్తారని తెలిపారు . మేధావులు , ప్రగతి శీల కాముకులు , ప్రజాస్వామ్యవాదులు , ప్రజాతంత్ర వాదులు , ఆలోచన పరులు , విద్యావేత్తలు , పలు ప్రజా , కుల సంఘాల నాయకులు , కార్యకర్తలు అత్యధిక సంఖ్యలో సదస్సుకు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు . ఈ కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమంలో కన్వీనర్లు జంగిపల్లి రవి , రవీందర్ నాయక్ , వీరనారి మణుల ఆశయ సాధన సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్యా ఉపేంద్ర బాయి , జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.ఝాన్సీ , వేదిక నాయకులు పాషా , శ్రీనివాస్ చారి , జగదీష్ , వీరన్న , శ్రీనివాస్ నాయక్ , రమేష్ , రాంబాబు , సమితి ఉపాధ్యక్షులు నాగమణి , కార్యదర్శి జయ, నాయకులు లలిత , జ్యోతి , చందు , కల్పనలు పాల్గొన్నారు.



# విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూని ఫామ్స్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే కె. ఆర్ నాగరాజు

- పాఠశాలలో మెరుగైన సౌకర్యాల కల్పనకు అమ్మ ఆదర్శ కమిటీల ఏర్పాటు చేశాం
- త్వరలోనే విద్యా కమిషన్ ఏర్పాటు చేయబోతున్న రాష్ట్ర ప్రభుత్వం
- విద్యారంగంలో సమూల మార్పులకు శ్రీకారం చుట్టపోతున్న సీఎం రేవంత్ రెడ్డి



**హనుమకొండ ప్రతినిధి, జూన్ 12 (పిసిడబ్ల్యూ న్యూస్):** పర్వతగిరి మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలను పున ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పాల్గొని విద్యార్థి విద్యార్థినీలకు దుస్తులు పుస్తకాలు పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో తెలంగాణ రాష్ట్ర చరిత్రలో మొట్టమొదటి సారిగా ప్రభుత్వ పాఠశాలలు ప్రారంభమైన మొదటి రోజే పిల్లలకు దుస్తులు పుస్తకాలు పంపిణీ చేసే చరిత్ర ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వానికి దక్కుతుందని ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్యను అందిస్తున్న మొట్టమొదటి ప్రభుత్వం మా కాంగ్రెస్ ప్రభుత్వం అలాగే విద్యారంగానికి పెద్దపీట వేస్తూ పాఠశాలలో మెరుగైన సౌకర్యాల కల్పనకు అమ్మ ఆదర్శ కమిటీలు ఏర్పాటు చేశామని అలాగే త్వరలోనే విద్యా కమిషన్ ఏర్పాటు చేయబోతున్న రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఒక్క ఉపాధ్యాయులు విద్యార్థులను బడిబాట కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలో చేరే విధంగా విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాల మీద భరోసా కల్పించి ప్రభుత్వ పాఠశాలలో చేరే విధంగా చేయాలని ఎమ్మెల్యే సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్ బాబు జెడ్పిటిసి బానోతు సింగిల్ నాయక్,ఎంపీటీసీలు రాజు, బొట్ల మహేంద్ర టిపిసిసి లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మని శేఖర్ రావు, వరంగల్ జిల్లా కిసాన్ సెల్ల అధ్యక్షుడు బొంపల్లి దేవేందర్ రావు, వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్ రావు జడ్పీ కో ఆప్షన్ ఎండి సర్వర్ ఎస్ఎంసి చైర్మన్ గీత ఎంఎన్ఓ లింగారెడ్డి ఉపాధ్యాయులు విద్యార్థులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగ పురోభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట: మంత్రి కొండా సురేఖ




**హనుమకొండ ప్రతినిధి, జూన్ 12 (పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగా పురోభివృద్ధికి పెద్దపేట వేస్తున్నదని రాష్ట్ర పర్యావరణ దేవదాయ శాఖ మాత్యులు కొండా సురేఖ పేర్కొన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా బుధవారం ఖిలా వరంగల్లోని ఆరెల్లి బుచ్చయ్య ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, నోటుబుక్కులు ఏకరూప దుస్తుల పంపిణీ కార్యక్రమంలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొని, నగర మేయర్ గుండు సుధారాణి, ఎం ఎల్ సి అలుబెల్లి నర్సిరెడ్డి , జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య లతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి, ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూల మాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించి, బడిబాట కార్యక్రమం గోడ ప్రతిని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి కొండ సురేఖ మాట్లాడుతూ.. కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా సర్కారు బడులను తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దఎత్తున చర్యలు చేపడుతున్నదని, అందులో భాగంగా కొనసాగుతున్న బడిబాట కార్యక్రమం విద్యార్థుల్లో ఉత్తేజాన్ని నింపుతుందన్నారు. పేద విద్యార్థులకు మెరుగైన వసతులతో నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు అడుగులు వేస్తున్నదని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో వసతులు, సదుపాయాలతో పాటు బోధనలో విప్లవాత్మక మార్పులకు చర్యలు చేపడుతున్నామన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించి ఎందరో ఉన్నత శిఖరాలు సాధించారన్నారు. తాను, వరంగల్ జిల్లా కలెక్టర్ కూడా ప్రభుత్వ పాఠశాలలో చదివిన వారే అని మంత్రి గుర్తు చేశారు.త్వరలో ప్రభుత్వ పాఠశాలను సెమి రెసిడెన్షియల్ స్కూల్స్ గా చేయుటకు ముఖ్యమంత్రి ఆలోచన లో ఉందని అన్నారు. అమ్మల భాగస్వామ్యం ఉండాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీలను ఏర్పాటుచేసి పాఠశాలల్లో అభివృద్ధి, మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగిందని అన్నారు. దీంతోపాటు మహిళలకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో మహిళలచే యూనిఫాంలో కుట్టించడం జరిగిందని తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా గుర్తించిన సుమారు 448 పాఠశాలల అభివృద్ధి పనులలో 130 పాఠశాలల్లో మౌలిక సదుపాయాల పనులు పూర్తయ్యాయని, మిగిలిన పాఠశాలల్లో 90 శాతం పనులు పూర్తయినాయని, వారంలోగా వంద శాతం పుర్తవుతాయని అన్నారు. జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాల్లో చదువుతున్న ఐదేళ్ల పై బడిన 7 వేల పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. బడిబాట కార్యక్రమం ద్వారా పిల్లలను నాణ్యమైన విద్య అందిస్తున్న ప్రభుత్వ పాఠశాలలోనే నమోదు చేసేలా విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రజలు కృషి చేయాలని కలెక్టర్ కోరారు. అనంతరం మంత్రి, మేయర్, ఎమ్మెల్సీ, కలెక్టర్ చేతుల మీదుగా విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు నోట్బుక్కులు, ఏకరూప దుస్తులు పంపిణీ చేశారు. అంతకుముందు వివిధ అంశాలలో ప్రతిభ కనబర్చిన ప్రదర్శించిన విద్యార్థులకు వారు సన్మానించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డి ఈ ఓ వాసంతి,విద్యాశాఖ అధికారులు, మెప్మా, అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల సభ్యులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను బోధించాలి

- విద్యార్థులకు నోట్ బుక్స్ , స్కూల్ యూనిఫాం అందజేసిన హెచ్ఎం



**తొర్రూర్ ప్రతినిధి, జూన్ 12 (పిసిడబ్ల్యూ న్యూస్):** మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలంలోని అరిపిరాల పాఠశాలలో విద్యార్థులకు స్కూల్ యూనిఫార్మ్ ,నోట్ బుక్స్ పంపిణీ చేసిన హెచ్ఎం బి .వెంకటేశ్వరరావు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ప్రసంగిస్తూ బడి ఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని పాఠశాలలో నాణ్యమైన విద్యతోపాటు మధ్యాహ్న భోజనం ఉచిత పాఠ్యపుస్తకాలు యూనిఫామ్ అందిస్తున్నారని అన్నారు. పాఠశాల బలోపేతానికి దాతలు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ వల్లపు గోపమ్మ, ఉపాధ్యాయులు ఏం రవి ,సుధాకర్ ,ఆచారి మధుకర్, విజయలక్ష్మి, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల పునర్వైభవానికి కాంగ్రెస్ అన్ని విధాలుగా కృషి చేస్తుంది

- పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి



**పరకాల, జూన్ 12 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఆచార్య జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని బుధవారం పరకాల పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో హనుమకొండ జిల్లా అడిషనల్ కలెక్టర్ రాధికా గుప్త తో కలిసి పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రారంభించారు.అనంతరం పదవ తరగతి లో 9.5 పైగా గ్రేడ్ లో ఉత్తీర్ణులైన విద్యార్థులను అభినందిస్తూ బహుమతులు అందించారు. పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, దుస్తువులు పంపిణీ చేసారు.ఈ సందర్భంగా ఎంఎల్ఏ రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు ప్రారంభమైన రోజున విద్యార్థులకు పుస్తకాలు, దుస్తువులు పంపిణీ చేయడం సంతోషకరమని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో విద్యారంగంలో సమూల మార్పులకు శ్రీకారం చుట్టపోతున్నట్లు తెలిపారు.విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చేరే విధంగా బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేసే విధంగా ఉపాధ్యాయులు చొరవ చూపించాలి ఆదేశించారు.ప్రతి తల్లిదండ్రులు పిల్లలను ప్రభుత్వ పాఠశాలకు పంపించి వారు కూడా భాగస్వాములు అవ్వాలని కోరారు. ప్రభుత్వం విద్య రంగానికి పెద్దపీత వేస్తూ, మౌలిక సదుపాయాలను కల్పిస్తుందని అన్నారు. త్వరలో విద్యా కమిషన్, మెరుగైన సౌకర్యాల కల్పనకు అమ్మ ఆదర్శ కమిటీలు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు.విద్యార్థులు ప్రైవేటు పాఠశాల విద్యార్థులతో పోటీపడి ఉన్నత శ్రేణిలో ఉత్తీర్ణులై ప్రభుత్వ పాఠశాలలకు పేరు తేవాలను కోరారు.

# వలస కార్మికుల పిల్లలను తప్పనిసరిగా పాఠశాలల్లో చేర్పించాలి

- పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- ఇటుక బట్టీలలో పని చేస్తున్న కార్మికుల పిల్లల ఆడిట్ నిర్వహణ




**పెద్దపల్లి జిల్లా, జూన్ 12: (పీసీడబ్ల్యూ న్యూస్):** పెద్దపల్లి జిల్లాలోని వివిధ వాణిజ్య వ్యాపార రంగాలలో పనిచేస్తున్న వలస కార్మికుల పిల్లలను తప్పనిసరిగా పాఠశాలల్లో చేర్పించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.బుధవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ప్రపంచ బాల కార్మిక వ్యవస్థ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా జిల్లాలోని ఇటుక బట్టీలు, హెూటల్స్, ఇతర వాణిజ్య వ్యాపార సంస్థల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాలో ఎట్టి పరిస్థితుల్లో చిన్నపిల్లలను పనిలో చేర్చుకోవడానికి వీలులేదని, బాలకార్మిక నిరోధ చట్టాన్ని వాణిజ్య వ్యాపార ప్రతినిధులు తూచా తప్పకుండా పాటించాలని అన్నారు.పెద్దపల్లి జిల్లాలో ఉన్న అన్ని ఇటుక బట్టిలను తనిఖీ చేసి వలస కార్మికుల పిల్లలకు సంబంధించి ఏజ్ గ్రూప్ వారీగా ఆడిట్ నిర్వహించి రిపోర్ట్ సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. వలస కార్మికుల పిల్లలను వెంటనే సమీపంలో గల అంగన్వాడీ కేంద్రం లేదా ప్రభుత్వ పాఠశాలలో తప్పనిసరిగా జాయిన్ చేయించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కార్మికుల రవాణా సమయంలో సైతం నిబంధనలు పాటించాలని, పని ప్రదేశాలలో మైనర్లను ఎట్టి పరిస్థితుల్లో విధులలో చేర్చుకోవద్దని ఆయన సూచించారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్, డిసిపిఓ కమలాకర్, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ రామ్మోహన్, సంబంధిత అధికారులు, ఇటుక బట్టీలు, హెూటల్, కిరాణ, క్లాత్ స్టోర్స్ యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

# భూములు కోల్పోతున్న భూ నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించాలి..

- వైద్య అధికారులను నియమించాలని ఎమ్మెల్యేకు వినతి

**గార్ల, జూన్ 12(పిసిడబ్ల్యూ న్యూస్):** సీతారామ ప్రాజెక్టు కాలువ నిర్మాణంలో భాగంగా భూములు కోల్పోతున్న భూనిర్వాసిత రైతులకు వెంటనే నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని సిపిఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్ డిమాండ్ చేశారు.స్థానిక తహశీల్దారు కార్యాలయంలో కళ్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి బుధవారం మండల కేంద్రానికి వచ్చిన ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య కు సిపిఎం అధ్వర్యంలో వినతిపత్రం అందించారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ మండలంలోని పుల్లూరు, బుద్దారం రెవెన్యూ పరిధిలో భూములు కోల్పోతున్న రైతులకు నష్టపరిహారం చెల్లించడం లో గత మూడున్నర సంవత్సరాల నుండి అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆవేదన వెలిబుచ్చారు.ఎన్నో సార్లు జిల్లా కలెక్టర్,సంబంధిత అధికారుల కు సమస్యను విన్నవించిన సన్న,చిన్న కారు రైతులకు అన్యాయం చేస్తున్నారని అందోళన వ్యక్తం చేశారు.స్థానిక ముప్పై పడకల ఆసుపత్రి లో రోగులకు సరిపడా వైద్యులు,సిబ్బంది లేక పోవడం వలన రోగులకు ప్రభుత్వ వైద్యం అందడం లేదని ఎన్నో సార్లు అందోళన లు,జిల్లా ఉన్నతాధికారుల కు వినతి పత్రాలు అందించిన పట్టించుకునే నాథుడే లేదని వాపోయారు.తక్షణమే హాస్పిటల్ లో పూర్తి స్థాయి వైద్యులను నియమించాలని, సీతంపేట సమీపంలోని పెద్ద చెరువులో ఆక్రమణ కు గురౌతున్న భూములను కాపాడాలని,ఆక్రమణ దారులపై చర్యలు తీసుకోవాలని,చెరువు చుట్టూ ట్రెంచ్ ఏర్పాటు చేయాలని డిమాండ్ లతో ఎమ్మెల్యే కనకయ్యకు వినతిపత్రం అందించారు. అందజేసిన వారిలో నాయకులు,భూ నిర్వాసితులు భాగం లోకేశ్వరావు,జి.మోహన్, అంబటి వీరాస్వామి,జి.శ్రీను, జి.వీరభద్రం,దస్రు,రామకృష్ణలు ఉన్నారు.



# విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు,యూనిఫామ్స్, నోట్ బుక్స్ అందజేత




**ఖమ్మం రూరల్,జూన్12 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** ఖమ్మం రూరల్ మండలంలోని ఆరెంపుల గ్రామ పంచాయతీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు నూతన విద్యా సంవత్సరం ప్రారంభం సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ ఆధ్వర్యంలో ఉచిత పాఠ్యపుస్తకాలు, యునిఫామ్స్, నోట్ బుక్స్ ఏఎపిసి చైర్మన్ పప్పుల విజయ,మాజీ సర్పంచ్ చింతమల్ల పద్మావతి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు సి. హెచ్.రవి,కో ఆప్షన్ సభ్యులు దావూద్ అందజేయటం జరిగింది. ఏఏపిసి చైర్మన్ పప్పుల విజయ మాట్లాడుతూ..విద్యార్థులు మంచిగా చదువుకొని ఉన్నత స్థానానికి రావాలని,గ్రామానికి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని,పదవ తరగతి విద్యార్థులు మండలంలో ప్రథమ స్థానంలో నిలవాలని అన్నారు.దావూద్ మాట్లాడుతూ.. పదవ తరగతిలో 10 జీపీఏ తెచ్చుకున్న విద్యార్థులకు 5000 రూ.ల నగదు ప్రోత్సాహం ఇస్తానని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాద్యాయులు కమల, సీత,సతీష్, అశోక్, మల్లయ్య,గణేష్,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొనటం జరిగింది.

# పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ఆంధ్రప్రదేశ ఉపముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన సందర్భంగా భారీ బైక్ ర్యాలీ



**ఖమ్మం జూన్ 12 (పి సి డబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** జనసేన పార్టీ అధినేత పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన సందర్భంగా అభిమానులు ఖమ్మం నగరంలో పలుచోట్ల తపాసులు పేలుస్తూ కేరింతలతో డాన్స్ లు వేస్తూ డిజె సౌండ్ తో భారీ బైక్ ర్యాలీని నిర్వహించారు . ఈ కార్యక్రమంలో పగడాల కిషోర్ , అడపాల నాగేందర్ మాధురి పూర్ణచందర్ రావు , గౌర శెట్టి వినోద్ కుమార్ , కావేరి సాయి , మలిశెట్టి సతీష్ , పసుపులేటి శ్రీధర్ , ఇవీఎస్ఎ తదితరులు పాల్గొన్నారు .

# విద్యార్థులకు నోట్ బుక్స్ స్కూల్ యూనిఫాం అందజేసిన ఎంపీపీ జవాజి హరీష్

**రామడుగు, జూన్ 12 (పిసిడబ్ల్యూ న్యూస్):** రామడుగు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు స్కూల్ యూనిఫార్మ్ ,నోట్ బుక్స్ పంపిణీ చేసిన మండల ఎంపీపీ జవాజి హరీష్ మాట్లాడుతూప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని ఉపాధ్యాయులకు కోరారు. ప్రైవేటు పాఠశాల కన్నా ప్రభుత్వ పాఠశాలలో ఉత్తీర్ణతశాతం పెంచాలని కోరారు. ఈసందర్భంగా ప్రధానోపాధ్యాయులు ప్రసంగిస్తూ బడి ఈడుపిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని పాఠశాలలో నాణ్యమైన విద్యతోపాటు మధ్యాహ్న భోజనం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గోపాల్ ఎంపీటీసీ బొమ్మెర వేణి తిరుమల ఎంపీడీవో రాజేశ్వరి ఏపిఎం ప్రభాకర్ ఉపాధ్యాయులు పంజాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్ర కో-ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్‌గా మార్నేని రవీందర్



**ఆత్మకూర్, జూన్ 12 (పిసిడబ్ల్యూ న్యూస్):** వరంగల్ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు తెలంగాణ రాష్ట్ర కోఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు. తెలంగాణ రాష్ట్ర కోఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ గా నియమితులైన మార్నేని రవీంద్రరావుని ఆత్మకూర్ పిఏసిఎస్ చైర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్, శాయంపేట చైర్మన్ కుసుమ శరత్ బాబు , పరకాల చైర్మన్ నాగయ్య, చిట్యాల చైర్మన్ క్రాంతి,మాదారం చైర్మన్ లింగమూర్తి, మైనార్టీ రాష్ట్ర నాయకులు ఎండి గౌస్ అందరూ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఏరుకొండ రవీందర్ గౌడ్ మాట్లాడుతూ మార్నేని రవీందర్రావు వరంగల్ ఉమ్మడి జిల్లాకు ఎంతో మేలు చేశారని, కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో రైతులందరికీ రుణమాఫీ అందజేస్తారని ఆయన అన్నారు.

# జహీరాబాద్‌లో రైతులకు సరిపడా డిఏపి సిద్ధం

**- వ్యవసాయ సంచాలకులు బిక్షపతి, వ్యవసాయ అధికారి ప్రవీణ**





**జహీరాబాద్,జూన్ 12 (పిసిడబ్ల్యూ న్యూస్):** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మున్సిపల్ పరిధిలో గల ఫెర్టిలైజర్ షాపులను స్థానిక వ్యవసాయ సంచాలకులు బిక్షపతి, వ్యవసాయ అధికారి ప్రవీణ ఇఫ్కో ఫర్టిలైజర్ సాయిరాం గణేష్ షాపులలో తనిఖీ చేసి ఆయా షాపుల్లో గల డీఏపీ నిలువలను బుధవారం తనిఖీ చేశారు. ప్రస్తుతం జహీరాబాద్ షాపులలో 1300 బ్యాగుల డిఏపి ఉందని తెలియజేశారు. రేపు సాయంత్రానికి మరో రెండు వేల బ్యాగుల డీఏపీ వస్తుందని రైతులు అధైర్య పడవద్దని తెలిపారు.

# డీఏపి ఎరువుల కృత్రిమ కొరతను అధికారులు నిరోధించాలి

**- బీజేపీ నాయకులు విశ్వనాథ్ యాదవ్**

**జహీరాబాద్, జూన్ 12 (పిసిడబ్ల్యూ న్యూస్):** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గ కేంద్రంలో రైతులకు డిఏపి ఎరువుల కృత్రిమ కొరతను వ్యవసాయ శాఖ అధికారులు నిరోధించి రైతులకు డీఏపి ఎరువులను అందుబాటులో ఉంచాలని భారతీయ జనతా పార్టీ జిల్లా నాయకులు విశ్వనాథ్ యాదవ్ వ్యవసాయ శాఖ అధికారులతో కోరారు. ఈ సందర్భంగా నాయకులు విశ్వనాథ్ యాదవ్ మాట్లాడుతూ జహీరాబాద్ నియోజకవర్గంలో రైతులు అధిక శాతం వ్యవసాయ రంగంపై ఆధారపడి ఉన్నందున జూన్ ప్రథమ వారంలో ఖరీఫ్ సీజన్ ప్రారంభమైనందున రైతులు విత్తనాలు నాటి పంటలు వేసుకునే కీలక సమయం అయినందున కొందరు ఫర్టిలైజర్ల డీలర్లు డిఏపి ఎరువుల కొరతను సృష్టించి రైతులకు రేపు, ఎల్లుండి రావాలని ఇబ్బందులు పెడుతున్నారని, దానికి విరుద్ధంగా వ్యవసాయ శాఖ అధికారుల ప్రకటన ఉందని, తమ వద్ద రైతుల అవసరాల కోసం 200 టన్నుల డీఏపి ఎరువులు ఉన్నాయని పేర్కొనడం డీలర్లు దానికి విరుద్ధంగా తమవద్ద స్టాక్ లేదని చెప్పడంతో రైతులు అయోమయంలో ఉన్నారని, ఇప్పటికైనా వ్యవసాయ శాఖ అధికారులు స్పందించి రైతులకు డీఏపి ఎరువులు అందుబాటులో ఉంచాలని భారతీయ జనతా పార్టీ నాయకులు విశ్వనాథ్ యాదవ్ కోరారు.



# తోరూర్ ప్రభుత్వ పాఠశాల బడిబాట కార్యక్రమంలో ఎమ్మెల్సీ నర్సిరెడ్డి




**తొర్రూర్ ప్రతినిధి,జూన్ 12 (పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రభుత్వ పాఠశాలలు అంటేనే సమస్యలకు తీవ్రంగా మారింది. గతంలో విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉండి ఉపాధ్యాయులు కూడా అన్ని క్లాసులకు సరిపడా ఉన్నప్పుడు వారి భోజన విధానం పాతకాలంలో ఎంతోమంది విద్యార్థులు విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి మంచి ఉద్యోగాలలో స్థిరపడి ఉన్నారు. విద్యార్థులు చదవకపోయినా పాఠశాలలో ఎలాంటి తప్పులు జరిగినా అలనాటి ఉపాధ్యాయులు విద్యార్థులను దండించినప్పటికీ కూడా తల్లిదండ్రులు చొరవ తీసుకోలేదు అలాంటి వారు ఎందరో శాస్త్రవేత్తలు గాను, వైద్య వృత్తిలో, లాయరు వృత్తిలో ,ఉపాధ్యాయ వృత్తిలో, ఇంజనీరింగ్ లో ఉన్నత స్థాయిలో ఎదిగి ఉన్నారు. ఇదంతా రాష్ట్రంలో ప్రైవేటు పాఠశాలల సంఖ్య లేనప్పటి మాటప్రైవేట్ పాఠశాలలో విద్యను ఎంతగానో అందిస్తారని భ్రమలో ఎన్నో డబ్బులను తెచ్చించి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలను కాదని ప్రైవేట్ బడులకు పంపిస్తున్నారు. ఈ బడిబాట కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు దుస్తులను అందించేందుకు మహబూబాబాద్ జిల్లాలోని తోరూర్ కేంద్రంలో గల ప్రభుత్వ పాఠశాలలో పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ నర్సిరెడ్డి హాజరు కాగా వారి వెంట జడ్పిటిసి ఎం శ్రీనివాస్ కూడా ఉన్నారు. విద్యార్థినీ విద్యార్థులకు దుస్తులు బుక్స్ అందజేసిన అనంతరం పాఠశాలలో నెలకొన్న సమస్యలను ఎమ్మెల్సీ నర్సిరెడ్డి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినులకు ప్రధాన సమస్యగా మరుగుదొడ్లు లేకపోవడంతో గత కొంతకాలంగా ఎన్నో సమస్యలకు ఎదుర్కొంటున్నామని ఎమ్మెల్సీ దృష్టికి తీసుకువెళ్లారు. ఇదే కాకుండా మధ్యాహ్న భోజన సమయంలో చెట్ల కింద కూర్చోబెట్టి భోజనాన్ని అందిస్తున్నారు దీనివల్ల తిని భోజనంలో పక్షులు వేసే వ్యర్థాలకు ఇబ్బందులు కలుగుతున్నాయని ఉపాధ్యాయులు కూడా ఏమి చేయలేకపోతున్నారని విద్యార్థుల వారి సమస్యలను విన్నవించారు. అన్ని సమస్యలకు పరిష్కార మార్గం ప్రయించే దిశగా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్తానని అన్నారు. ఇందులో భాగంగా ఆరవ తరగతి చదువుతున్న వైష్ణవి పుట్టినరోజు కావడంతో ఎమ్మెల్సీ తో పాటు, జడ్పిటిసి కూడా మిఠాయిలు అందజేశారు .ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు లక్ష్మీనారాయణ వార్డ్ కౌన్సిలర్ శ్రీనివాసరావు, డాక్టర్ నాగమణి, ఉపాధ్యాయుల బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు, విద్యావేత్తలు తదితరులు పాల్గొన్నారు.

# మోడల్ స్కూల్,జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో పాఠ్యపుస్తకాలు స్కూల్ యూనిఫార్మ్ పంపిణీ

**• ఎంపీపీ కందకట్ల కళావతి**





**సంగెం, జూన్ 12 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పాఠ్యపుస్తకాల పంపిణీ, ఏక రూప దుస్తువులు పాఠశాల ప్రారంభం రోజే అందించాలి అనే దృఢసంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమంలో భాగంగా బుధవారం సంగెం మండలంలోని మోడల్ స్కూల్ గవిచర్ల ,జడ్.పి.హెచ్.ఎస్ సంగెం పాఠశాలలో హెచ్ఎం విక్రమ్ కుమార్ , మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రెహ్మాన్ అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథి గా సంగెం మండల ఎంపీపీ కందకట్ల కళావతి హాజరై మాట్లాడుతూ...




పిల్లలకు పాఠ్యపుస్తకాలు,స్కూలు యూనిఫార్మ్ పాఠశాల ప్రారంభోత్సవం రోజే పంపిణీ చేయటం చాలా ఆనందంగా ఉందని ఆమె అన్నారు. ప్రభుత్వం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, పరకాల శాసన సభ్యులు రేవూరి సంగెం మండలంలోని పలు పాఠశాలలకు మౌఖిక వసతులకు గాను సుమారు 1 కోటి 50 లక్షల నిధులను మంజూరీ చేయించినారని, అట్టి పనులను అమ్మ ఆదర్శ్ పాఠశాల కమిటీల ద్వారా పనులను వేగంగా పూర్తి చేయించటం జరుగుతుందని ఆమె అన్నారు.తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలలో నాణ్యమైన విద్యను అందిస్తున్నారు.తెలంగాణ ప్రభుత్వంనిర్దేశించిన గడువుకు ముందే స్కూల్ యూనిఫార్మ్ స్టిచ్చింగ్ చేసి అందించిన స్వయం సహాయక బృందాల మహిళలను, సెర్ప్, డీఆర్డీఏ సిబ్బందిని అభినందించారు. పదవ తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత సాదించినందుకు ఉపాధ్యాయులను అభినందించి, పాఠశాల టాపర్ గా నిలిచిన విద్యార్థిని నిరాటినక్షత్రను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో గవిచర్ల ఎంపీటీసీ గూడ సంపత్ రెడ్డి ,సంగెం ఎంపీటీసీ మెట్టిపల్లిమల్లయ్య మాజీ సర్పంచ్ కందకట్ల నరహరి,అచ్చ నాగరాజు ఏపిఎం కిషన్, ఏఏపిసి చైర్ పర్సన్ సంగెంప్రవళిక ,మోడల్ స్కూల్ ఆదర్శ పాఠశాల చైర్మెన్ రాధిక్ ,ఎంపీపీ ఎస్ హెడ్మాస్టర్ కుమారస్వామి,రెండు పాఠశాలల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



# శ్యామల చెరువు కబ్జాకు యత్నం

**• అధికారులకు పిర్యాదు చేసిన గ్రామస్తులు**

**• వెంటనే స్పందించి కట్టడాలను కూల్చిన మున్సిపల్ అధికారులు**



**హసన్‌పర్తి, జూన్ 12 (పిసిడబ్ల్యూ న్యూస్):** హసన్ పర్తి మండలం 55 వ డివిజన్లోని భీమారం శ్యామల చెరువు మత్తడి ప్రాంతంలో గల భూమిని పర్వతగిరి మండలం చింత నెక్కొండ గ్రామ ప్రాంతానికి చెందిన ఒక వ్యక్తి కొంతమందితో కలిసి కబ్జా చేయుటకు ప్రయత్నం చేశాడు. భీమారంలో గల శ్యామల చెరువు ప్రాంతంలో కొంత భూమి కిరాయికి తీసుకొని ఫేక్ డాక్యుమెంట్ సృష్టించి దాన్ని చదును చేసి కట్టడాలు నిర్మించడం చేస్తున్నాడని గ్రామస్తులు తెలుపుతున్నారు. ఎలాంటి నిర్మాణాలు చేపట్టొద్దని ప్రభుత్వ అధికారులు చెప్తుంటే, మున్సిపల్ అధికారులు రెవెన్యూ అధికారులు ఇరిగేషన్ అధికారులు ప్రజా ప్రతినిధులు జారీచేసిన ఎవరి ఆదేశాలను లెక్క చేయకుండా నిర్మాణాలు చేస్తున్నారు. ఇదేమని అడిగిన వారితో తమ వెనుకాల అధికార పార్టీ నాయకులు ఉన్నారని మీరు ఏం చేయలేరని మీరేం చేసుకుంటారో చేసుకోండి అని అంటున్నారని గ్రామస్తులు తెలుపుతున్నారు. విషయం తెలుసుకున్న మున్సిపల్ సిబ్బంది నిర్మాణాన్ని ఆపడం జరిగింది. కబ్జా చేస్తున్న వ్యక్తి అధికారుల మీద దురుసుగా ప్రవర్తించినాడు. ఈ భూమి ఎఫ్ టీ ఎల్ కి వస్తే రానీ, ఇప్పుడైతే నిర్మాణము ఆపలేను, నిర్మాణాలు యధావిధిగా చేపడుతానని అధికారులతో దురుసుగా మాట్లాడుతూ, మీరు హద్దులు నిర్ణయించి తరువాత కూల్చి వేయండి అని, నేనైతే కట్టడాలు ఆపనని అధికారులకు కరాకండిగా చెప్పుతున్నాడని గ్రామస్తులు తెలుపుతున్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల వైద్యులు అప్రమత్తంగా ఉండాలి: కలెక్టర్ భవేష్ మిశ్రా




**భూపాలపల్లి, జూన్ 12 (పిసిడబ్ల్యూ న్యూస్):** సీజనల్ వ్యాధుల పట్ల వైద్యులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ భావేష్ మిశ్రా వైద్యాధికారులను ఆదేశించారు.బుధవారం సమీకృత కలెక్టర్ కార్యాలయపు సమావేశ మందిరంలో వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రభుత్వ ఆసుపత్రులలో కొనసాగుతున్న వైద్య సేవల గురించి వైద్యాధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వైద్యాధికారులు, వైద్య సిబ్బంది వానాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని అన్నారు. మారుమూల మండలాలైన పలిమెల, మహ ముత్తారం, కాటారం మండలాల్లో ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాల్సిందిగా ఆదేశించారు. సీజనల్ వ్యాధులు, అంటు వ్యాధుల పై ప్రజలకు అవగాహన కల్పించాలని, వ్యాధులు వ్యాపించకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు.మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా వంటి విష జ్వరాలు రాకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని మెడికల్ ఆఫీసర్లను ఆదేశించారు. మాతా శిశు మరణాలు, చిన్నపిల్లల్లో వచ్చే రక్తహీనత సమస్యలు, టీబి, అంటు వ్యాధుల నిర్మూలన కార్యక్రమాలు జరిగే విధానాన్ని అడిగి తెలుసుకున్నారు.మాత శిశు సంరక్షణలో భాగంగా లింగ నిష్పత్తి తేడా ఉన్నందున మెడికల్ ఆఫీసర్లు అందరినీ వాటి పై సమీక్ష చేయాల్సిందిగా ఆదేశించారు. వర్షాకాలంలో అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో టీకాలు, అత్యవసరమందులు అందుబాటులో ఉంచుకోవాలని వైద్యాధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ మధుసూదన్, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ కొమురయ్య, వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రాజుడేవిడ్, చిట్యాల సూపరిన్టెండెంట్, డాక్టర్ తిరుపతి, ప్రోగ్రాం అధికారులు, ప్రాథమిక ఆరోగ్య వైద్యాధికారులు, మల్టి పర్పస్ సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

# అందరూ ఉన్న అనాధనే....

**• పిసిడబ్ల్యూ న్యూస్‌లో వచ్చిన కథనానికి స్పందించిన తనయుడు**

**తోరూర్ ప్రతినిధి, జూన్ 12 (పిసిడబ్ల్యూ న్యూస్):** అందరూ ఉన్న అనాధనే అని వచ్చిన కథనానికి స్పందించిన దాతలు. పెద్ద ముప్పారం లో గల వృద్ధాశ్రమ సభ్యులు స్పందించి 93 సంవత్సరాల వయసు ఎలా ఉంటుందో వారి ఆశ్రమానికి తీసుకువెళ్లేందుకు సిద్ధమయ్యారు. పెద్ద ముప్పారం నుండి వృద్ధుల ఆశ్రమ సభ్యులు పి సి డబ్ల్యూ న్యూస్ ప్రతినిధిని సంప్రదించి పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. వృద్ధుని వృద్ధాశ్రమానికి తరలించే ముందు వారి తనయులకు విషయాన్ని అందించి వారి స్పందన తోటి తీసుకువెళ్లాలని ఆలోచనతో ముగ్గురు కుమారులకు ఫోన్ చేయగా హనుమకొండలో ఉండే సారయ్య అనే రెండవ కుమారుడు స్పందించారు. పూర్తి స్థాయిలో తన తండ్రిని చూసుకోలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. వృద్ధుడు పడుతున్న బాధలను గమనించి చుట్టుపక్కల వారు కూడా వృద్ధుల ఆశ్రమానికి తీసుకువెళ్తే తన ఆరోగ్యం మెరుగుపడుతుందని వచ్చేది వర్షాకాలం కనుక తను ఉండే పూరి గుడిసెలో ఎలాంటి రక్షణ లేకపోవడంతో ఏ రోజు ఏమి జరుగుతుందోనని మదన పడుతున్నారు. రెండవ కుమారుడు సారయ్య అనుమతితో నేడు వృద్ధుడిని పెద్ద ముప్పారం ఆశ్రమం లోకి తీసుకువెళ్లేందుకు ఆశ్రమ సభ్యులు అంగీకరించారు. తనయుడు కూడా తండ్రిని చూసుకునేందుకు మధ్య మధ్యలో వృద్ధుల ఆశ్రమానికి వెళ్లి చూసి వస్తానని తెలిపారు. వృద్ధుని పట్ల స్పందించిన తనయుడు నిర్ణయం సరైన పద్ధతిలో ఉన్నదని సాయిలు ఇంటి పక్కన వారు కూడా అంగీకారం వ్యక్తం చేశారు. సారయ్య తన తండ్రి పై మమకారం చూయించినందుకు గ్రామస్తులు కొందరు హర్షం వ్యక్తం చేశారు.

